

బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్



యువతకు ఉద్యోగం లేదా ఉపాధి కల్పించడమే లక్ష్యం

- మంత్రులు నిమ్మల, కందుల
- రాజమహేంద్రవరంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం



రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు నిమ్మల, కందుల, ఎమ్మెల్యేలు గోరంట్ల, ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ సోము, నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ శేషారావు తదితరులు

రాజమహేంద్రవరం రూరల్ 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో యువతకు ఉద్యోగం లేదా ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక సాంస్కృతికశాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ కళాశాలలో నిర్మించిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాన్ని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాలు సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రికలని అన్నారు. ఈ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందిస్తామని, గోదావరి జిల్లాలు వ్యవసాయంతోపాటు పారిశ్రామిక రంగంలో కూడా ముందంజలో నిలుస్తాయన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాబోయే తరానికి దిక్సూచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న చంద్రబాబు సంకల్పం దీంతోనే ప్రారంభమైందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ప్రతి ఆవిష్కరణాత్మక కార్యక్రమానికి ప్రధాని మోదీ పూర్తి సహకారముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేసీ చిన్న రాముడు, గ్రీన్ కోర్ చైర్మన్ జి.రాంబాబు, నన్నయ్య వీసీ విప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ శేషారెడ్డి, పలు విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



రామేశంమెట్ట చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ ప్రతిపాదిత ప్రాంతం

జిందాల్‌కు జై

ఉమ్మడి జిల్లాలో రోజువారీ ఉత్పత్తయ్యే చెత్త నుంచి విద్యుత్ తయారుచేసేందుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఎక్కడికక్కడ కొండల్లా పేరుకుపోతూ ప్రజారోగ్యానికి చేటు చేస్తున్న చెత్త ఇకపై కనిపించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీన్నంతా ఒకేచోటకు చేర్చి దాని నుంచి విద్యుత్ తయారుచేయడానికి ఎట్టకేలకు టెండర్లు ఖరారు చేసింది. పోటీలో ప్రముఖ జిందాల్ సంస్థ ప్రాజెక్టు దక్కించుకుంది. పెద్దాపురం మండలం రామేశంమెట్టలో 35 ఎకరాల్లో దీన్ని ఏర్పాటుచేయడానికి కంపెనీ తాజాగా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో మొత్తం రూ.1270 కోట్ల పెట్టుబడిని జిందాల్ సంస్థ పెట్టబోతోంది. తొలి దశలో రూ.370 కోట్లతో చెత్త నుంచి రోజుకు 12 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. వాస్తవానికి ఈ ప్రాజెక్టును అనపర్తి నియోజకవర్గం బలభద్రపురంలో ఏర్పాటు చేయాలని భావించినా కుదరలేదు. చివరకు రామేశంమెట్ట ఖరారైంది

- జిందాల్ చేతికి రూ.370 కోట్ల చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్
- టెండర్లలో వర్క్ ఆర్డరు దక్కించుకున్న కంపెనీ
- రెండు దశల్లో మొత్తం రూ.1270 కోట్ల పెట్టుబడికి నిర్ణయం
- ఎట్టకేలకు పెద్దాపురం రామేశంమెట్ట అనుకూలంగా ఉండడంతో ఖరారు
- అంతకుముందు కాకినాడ,పిఠాపురంతోపాటు ఏడుచోట్ల స్థలాల పరిశీలన
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో చెత్తంతా ఒకేచోటకు తరలించి 12 మెగావాట్ల విద్యుత్ తయారీ

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు కలిపి 11 వరకు ఉన్నాయి. వీటి పరిధిలో రోజూ భారీగా చెత్త పోగవుతోంది. నిత్యం ఈ చెత్తంతా మున్సిపల్ సిబ్బంది నగరాలు, పట్టణాలకు దూరంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. ఇందుకోసం వందలకొద్దీ వాహనాలు, ఉద్యోగులు అవసరమవుతున్నారు. ఇలా ఏళ్ల తరబడి పోగవుతున్న చెత్తతో ఆయా ప్రాంతాల డంపింగ్ యార్డులు కొండలను తలపిస్తున్నాయి. వీటికి నిప్పంటిస్తుండడంతో తీవ్ర వాయుకాలుష్యం వెలువడుతోంది. అటు తీవ్రమైన దుర్వాసనతో జనం ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు సైతం తలెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వీటన్నింటికి విరుగుడుగా ఈ చెత్తనంతటిని మండించి విద్యుదుత్పత్తి చేపట్టేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అందులో భాగంగా చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రాజెక్టును రూ.370 కోట్లతో పట్టాలెక్కించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 11 మున్సిపాల్టీలతోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మరో 11 కార్పొరేషన్లు, మున్సిపాల్టీలను కలిపి కాకినాడ-రాజమహేంద్రవరం క్లస్టర్‌గా ప్రభుత్వం ప్రతిపాదించింది. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమతో కలిపి రోజుకు 950 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్టు లెక్కలు కట్టింది. ఇందులో అత్యధికంగా ఉమ్మడి తూర్పు పరిధిలోని కాకినాడ కార్పొరేషన్‌లో రోజుకు 144 టన్నులు, రాజమహేంద్రవరం కార్పొరేషన్ 160, పిఠాపురం 26, పెద్దాపురం 25, సామర్లకోట 23, రామచంద్రపురం 23, మండపేట 26, ముమ్మిడివరం 11, అమలాపురం మున్సిపాల్టీ పరిధిలో 30 టన్నుల చొప్పున చెత్త రోజువారీ వస్తోంది. ఈ చెత్తంతటిని ఒకచోటకు చేర్చి దీనితో విద్యుదుత్పత్తి చేయడానికి అధికారులు అంచనా వేయగా, రోజుకు 12మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని తేల్చారు. 12మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు రూ.370 కోట్ల వరకు ఖర్చవుతుండగా, ఒక్క పైసా కూడా ప్రభుత్వం పెట్టుబడి పెట్టకుండా ప్రైవేటు కంపెనీయే భరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీయే ఈ మొత్తం భరించేలా టెండర్లు పిలిచింది. ఎంపికైన సంస్థ ఈ మొత్తం భరిస్తే ప్రభుత్వం తరఫున చెత్త ఇవ్వడం, ఉత్పత్తయిన విద్యుత్‌ను 25ఏళ్లపాటు సదరు కంపెనీయే సొంతంగా విక్రయించుకునే వెసులుబాటు కల్పించింది. ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి ఏమాత్రం భారం లేకుండా రెండు కార్పొరేషన్లు, తొమ్మిది మున్సిపాల్టీల్లో చెత్తంతా బయటకు వెళ్లిపోనుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్టుకు పిలిచిన టెండర్లలో పలు కంపెనీలు పోటీపడగా, ప్రముఖ జిందాల్ కంపెనీ వర్క్ ఆర్డరు సొంతం చేసుకుంది. దీంతో ప్రభుత్వం ఈ సంస్థతో ఇటీవల ఒప్పందం ఖరారు చేసుకుంది. ప్రాజెక్టుకు కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు కావలసి ఉండడంతో దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే జిందాల్ గుంటూరులో చెత్త నుంచి విద్యుత్ తయారుచేస్తోంది.

అన్నీ చూసి.. రామేశంమెట్ట ఓకే చేసి..

ఈ ప్రాజెక్టుకు అనువైన ప్రదేశం కోసం పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు తొలుత అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులో 12, బలభద్రపురంలో 20ఎకరాలు ఎంపిక చేశారు. 12 ఎకరాల్లో విద్యుత్‌ప్లాంట్, 20ఎకరాల్లో తెచ్చిన చెత్త, ఫ్లైయాష్ పోగుచేసేలా ప్రతిపాదించారు. తద్వారా చెత్త నుంచి తయారయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించేలా విద్యుత్ లైన్ ఉండడంతో ప్రాజెక్టు ఖరారు చేశారు. తీరా దీనిపై స్థానిక ప్రజలు, అటు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో ప్రత్యామ్నాయంగా కాకినాడ జిల్లాలో కాకినాడ సిటీ, పిఠాపురం చెందుర్తితోపాటు మరో ఏడుచోట్ల అధికారులు పరిశీలించారు. పెద్దాపురం రామేశంమెట్ట అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రాంతం జనావాసాలకు దూరంగా ఉండడం, పైగా ఈ ప్రాంతం ఏడీబీ రహదారిని అనుకుని ఉండడంతో చెత్త వాహనాల రాకపోకలకు అనువుగా ఉంటుందని నిర్ణయానికి వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే రాజప్ప సైతం ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు సుముఖంగా ఉండడంతో ఎట్టకేలకు రామేశంమెట్టను ఖరారు చేశారు. జిందాల్ సంస్థ సైతం ఇక్కడ ప్రాజెక్టుకు అనుకూలత ఉండడంతో 35 ఎకరాలు కోరింది. దీంతో కొన్ని రోజుల కింద ఆ కంపెనీకి 16 ఎకరాల ప్రభుత్వ భూములు అప్పగించారు. మరో 19 ఎకరాలు చెత్తనిల్వ, ఫ్లైయాష్ నిల్వకు అవసరం ఉండడంతో సమీపంలో ఉన్న డీపట్టా భూములు గుర్తించారు. రైతులకు ఎకరాకు రూ.19 లక్షల వరకు ఇచ్చేలా చర్చలు జరుపుతున్నారు. తొలివిడత ప్రాజెక్టు పూర్తయ్యాక మలివిడత ఈ ప్రాజెక్టుపై జిందాల్ మరో రూ.900 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆవిష్కాంధ్ర సాధనలో ఇన్నోవేషన్ హబ్ ఓ మైలురాయి

హబ్ ప్రారంభ సభలో మంత్రి నిమ్మల

7



జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

'ఫీవర్.. ఫియర్' వార్తకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ స్పందన

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వెల్లడించారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'ఫీవర్... ఫియర్' వార్తకు ఆయన స్పందించి వివరణ ఇచ్చారు. గ్రామ/వార్డు స్థాయిల్లో ఫీవర్ సర్వే బృందాలను పంపి, కేసులు గుర్తించి వెంటనే చికిత్స అందిస్తున్నామని, రాపిడ్ రెస్పాన్స్ టీంలు సున్నిత ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీటి భద్రత, దోమల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఫాగింగ్, యాంటీ లార్వా పనులు, తాగునీటి క్లోరినేషన్ స్థానిక సంస్థల సహకారంతో కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే, జ్వరానికి ఉపయోగించే మందులు, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్స్, అత్యవసర ఔషధాలు అన్ని ఆస్పత్రులకు పంపిణీ చేయడం జరిగిందని, మెడికల్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు విధుల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు సాధారణంగా వస్తుంటాయని, జిల్లావ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు, సీహెచ్‌సీలతోపాటు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తగిన ఏర్పాట్లు చేసి రోగులకు అవసరమైన చికిత్స, మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమయ్యే రోగులను రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతోందని, ఇక్కడ ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీలకు నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు మరిగించి చల్లార్చిన నీటిని తాగాలని, దోమ తెరలు వాడాలని ఆయన పేర్కొన్నారు.

తాత్కాలిక ధ్రువపత్రం ఉన్నా పర్వాలేదు : కలెక్టర్

రాజమహేంద్రవరం, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మానసిక వైకల్యం (ఎంఆర్), మానసిక అనారోగ్యం(ఎంఐ) కేటగిరీల కింద తాత్కాలిక వైద్య ధ్రువపత్రం ఉన్నా ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛను నిలుపుదల కాదని, ఎలాంటి నోటీసులు ఇవ్వబోమని కలెక్టర్ ప్రశాంతి స్పష్టంచేశారు. ఈమేరకు సంబంధిత అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ రెండు కేటగిరీల కింద 4328 మంది పింఛన్లు పొందుతున్నారన్నారు. ఇప్పటివరకూ 1402 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారని, వీరిలో 422 మందికి నోటీసులు జారీ చేశామన్నారు. ఎంఆర్ కేటగిరీలో 18ఏళ్లలోపు వయసు కలిగిన 256మందికి తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీచేశామన్నారు. ఎంఐ కేటగిరీలో మొత్తం 1157 మందిలో 429 మందికి పరీక్షలు జరిగి పింఛను నిలిపివేసిన 206 మందిలో 204 మంది 18ఏళ్లలోపు వాళ్లేనని చెప్పారు. వాళ్లకు కూడా తాత్కాలిక ధ్రువపత్రాలు ఇచ్చారన్నారు. అందువల్ల పింఛన్లు నిలుపుదల కావన్నారు. మిగిలిన కేటగిరీల్లోని నోటీసులు అందుకున్న వారు కూడా ఎలాంటి ఆందోళనకూ గురికావాల్సిన అవసరం లేదన్నారు. అవయవ సంబంధిత, వినికిడి, కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులు తమ పరిధిలోని మునిసిపల్ కమిషనర్ లేదా మండల ప్రజా అభివృద్ధి అధికారికి ఆగస్టు 25లోగా అప్పీలు చేసుకోవచ్చొన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీ సూర్యప్రభ, డీఆర్డీఏ పీడీ ఎన్‌వీవీఎస్ మూర్తి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మ, డాక్టర్ ఎల్.సాయిబాలాజీ పాల్గొన్నారు.




హత్యకు గురైన ఏకుల బాబూరావు, శారద (ఫైల్‌ఫొటో)

దంపతుల దారుణ హత్య

హంతకుడు అల్లుడే

- కత్తితో నరికేసిన వైనం
- తప్పించుకున్న కుమార్తె
- తూర్పుగోదావరి జిల్లా ఘంటావారి గూడెంలో ఘటన

7



రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతి

ఉధృతంగా గోదావరి

మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా ధవళేశ్వరం బ్యారేజీ

8

ఘంటావారిగూడెంలో

అశ్లీల నృత్యాలు, మద్యం పార్టీ

- పోలీసుల దాడి
- 25 మంది పురుషులు, ముగ్గురు యువతుల అరెస్టు

7

సూచించిన ప్రదేశాల్లోనే గణేష్ నిమజ్జనం

మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

నేడు ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ -2025

బెస్ట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ముగ్గురికి నగదు బహుమతులు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం హోటల్ మంజీరాలో గురువారం రాజమండ్రి ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ 2025ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. బుధవారం స్థానిక తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌లో 130 మంది నమోదు చేసుకున్నారని చెప్పారు. ఇందులో స్క్రీనింగ్ చేసి 15 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ 15 మంది గురువారం మధ్యాహ్నం మంజీరాలో ప్రజెంటేషన్ ఇస్తారని, వారిలో ప్రతిభ కనబరిచిన వారిలో మొదటి బహుమతిగా రూ.లక్షా 25వేలు, రెండో బహుమతిగా లక్ష రూపాయలు, మూడో బహుమతిగా రూ.75 వేల నగదు బహుమతులను భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇస్తున్నామన్నారు. ఈ ముగ్గురితోపాటు బాగా ప్రజెంటేషన్ ఇచ్చిన మరో ముగ్గురిని ఎంపికచేసి మొత్తం ఆరుగురిని బొమ్మూరులోని రతన్‌టాటా హబ్‌కి అప్పగిస్తామని చెప్పారు. ఇలాంటి ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి అవసరమైన సహకారం అందించడమే రతన్‌టాటా ఇంక్యుబేషన్ సెంటర్ అవశ్యకత అని అన్నారు. మొత్తం మీద 400 మంది హాజరవుతారని, వారందరినీ రతన్ టాటా హబ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా స్థిరపడేందుకు మార్గం సుగమం చేస్తారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు అయిపోయినప్పటికీ ఇంకా ఎవరైనా ఆసక్తి ఉన్న వారు ఉంటే ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా నమోదు చేసుకోవచ్చని, సమ్మిట్‌లో పాల్గొనవచ్చని ఆదిరెడ్డి వాసు చెప్పారు.

ఓట్లు చోరీ చేస్తే ప్రజాస్వామ్యం నిలబడదు : హర్షకుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): ఓట్లు చోరీకి గురైతే ప్రజాస్వామ్యం నిలబడదని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. కొంతమూరు ప్రకృతి వేదికలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత రాహుల్‌గాంధీ పోరాడుతున్నారని, ఆయన పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. బీహార్‌లో 7.90 కోట్ల ఓటర్లుంటే 65 లక్షల ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. ఇందులో దళితులు, పేదవర్గాలు, మైనార్టీల ఓట్లే ఉన్నాయన్నారు. రాహుల్‌గాంధీ పోరాటంతో సుప్రీంకోర్టు స్పందించడంతో 56 గంటల్లోనే 65 లక్షల ఓట్లు తిరిగి చేర్చారన్నారు. మన రాష్ట్రంలో 12.50 శాతం ఓట్లు తేడా వచ్చినప్పటికీ దానిపై మాట్లాడడంగాని, పోరాటం చేసే దమ్ము జగన్‌కు లేదన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి జగన్ మద్దతు ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను తన చెప్పుచేతల్లో పెట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి విజయకుమార్, కాటం రవికాంత్, కొవ్వూరి శ్రీనివాస్, యర్రా రామకృష్ణ పాల్గొన్నారు.



రాజమండ్రి సెంట్రల్ జైలులో మాక్ డ్రిల్ నిర్వహించిన ఆక్టోపస్ బృందం

సెంట్రల్ జైలులో 'ఆక్టోపస్' మాక్ డ్రిల్

రాజమహేంద్రవరం, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సోమవారం అర్ధరాత్రి వేళ రెవెన్యూ, ఫైర్, మెడికల్, ఎలక్ట్రికల్, లోకల్ పోలీస్, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీస్ సహకారంతో ఆపరేషన్ సురక్ష పేరుతో 'ఆక్టోపస్' టీం మాక్‌డ్రిల్ నిర్వహించిందని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ తెలిపారు. జైలులో అత్యవసర పరిస్థితులు ఎదురై, ఊహించని, ఉగ్రవాద, ప్రమాదకర ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం, రక్షణ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి ప్రతిస్పందించడమే ముఖ్య ఉద్దేశంగా మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు బి.కృష్ణ, కె.శంకరయ్య, ఇన్స్‌పెక్టర్ బి.మురళి పాల్గొన్నారు.



పసుపు కొమ్ములతో ఆరు అడుగులు

గణపతిని తయారు చేసిన గొల్లప్రోలు తాపీమేస్త్రీ కోలా వీరబాబు

గొల్లప్రోలు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హాని కలిగించని విగ్రహాలు తయారు చేయాలనే అతడి సంకల్పం ఏటా వినూత్నంగా గణనాథుని విగ్రహాల తయారీపై దృష్టి పెట్టేలా చేసింది. ఆరేళ్లుగా భిన్నమైన విగ్రహాలను తయారు చేసి నిలుపుతున్నారు.


వీరబాబు

కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణానికి చెందిన తాపీ మేస్త్రీ కోలా వీరబాబు ఆరు అడుగుల ఎత్తున గల పసుపు కొమ్ముల వినాయక విగ్రహాన్ని తయారు చేశారు. దాదాపుగా నెల నుంచీ ఇదే పనిలో నిమగ్నమై ఉన్న ఇతను ప్రస్తుతం గణనాథుడికి తుది మెరుగులు దిద్దుతున్నాడు. ఆరు కిలోల తేనె మైనం, మట్టి, గడ్డి, తొమ్మిది కిలోల పసుపు కొమ్ములు వినియోగించి దీనిని తయారు చేశాడు. దీనిని తాటిపర్తి పుంత రోడ్డులో వినాయక చవితి సందర్భంగా నిలపనున్నట్టు వీరబాబు చెప్పాడు. గత ఆరేళ్లలో మట్టి వినాయకుడితో పాటు పసుపు, పిండి, కాజీ పాకం, రుద్రాక్షలతో వినాయక విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణానికి హాని కలిగించని రీతిలో వినాయకుడిని తయారు చేయాలనే సంకల్పమే తనను ఇటువైపు నడిపించిందని వీరబాబు తెలిపాడు. అతడు తయారు చేస్తున్న ఈ పర్యావరణహిత విగ్రహాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.

"వినాయక చవితికి గణనాథుని విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. వివిధ రకాల ఆకృతిలో వీటిని తయారు చేయడంలో రాజస్థాన్‌కు చెందిన కళాకారులు నిమగ్నమయ్యారు. అక్కడి నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు విగ్రహాల తయారీ ద్వారానే కుటుంబాలను పోషించుకుంటున్నారు. రెండు అడుగులు నుంచి 15 అడుగుల ఎత్తు వరకు గల విగ్రహాలను వీరు తయారు చేస్తున్నారు. చవితికి ఆరు నెలల ముందు నుంచే వీరు విగ్రహాల తయారీకి శ్రీకారం చుట్టి ఉత్సవాల సమయానికి ప్రజలు కోరిన విధంగా సిద్ధం చేస్తారు."

ఓ బొజ్జ గణపయ్యా... మీ బంటు మేమయ్యా




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ శివారులో రాజస్థాన్ కార్మికులు తయారు చేసిన వినాయక విగ్రహాలు

- వినాయక విగ్రహాల తయారీలో రాజస్థాన్ కార్మికులు
- ఆరు నెలలు ముందు నుంచే ఇదే పనిలో...
- కుటుంబాలతో ఇక్కడే స్థిరపడ్డ రాజస్థానీయులు
- విగ్రహం రూపు ఒక రోజులోనే
- ఫినిషింగ్ టచ్‌లకు రెండు నుంచి మూడు నెలలు
- రెండు నుంచి 15 అడుగుల వరకు విగ్రహాల తయారీ

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

హిందూ సంప్రదాయంలో వినాయక చవితికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ప్రతి ఒక్కరూ గణనాథునికి పూజలు నిర్వహించి తాము చేపట్టే కార్యక్రమాలకు విఘ్నాలు రాకుండా చూడాలని ప్రార్థిస్తారు. అదే సమయంలో గ్రామాలు, పట్టణాలు, నగరాలు బేధం లేకుండా వీధివీధినా వినాయక విగ్రహాలు నిలిపి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పెద్ద వినాయక విగ్రహాల ఏర్పాటుపై ఆయా ప్రాంతాల్లోని ఉత్సవ కమిటీల మధ్య పోటీ నెలకొంటుంది. ప్రతిఏటా విగ్రహాల ఎత్తు, సైజు పెంచుకుంటూ వెళ్తారు. కొన్ని ప్రాంతాల్లో ఆకర్షణీయంగా ఉండే వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. ఇలా భారీ విగ్రహాలను తయారు చేసేది మాత్రం రాజస్థాన్ కార్మికులే. వీరి కుటుంబాలు ఇక్కడకు వలస వచ్చి స్థిరపడి విగ్రహాల తయారీలోనే కొనసాగుతున్నారు. ఆరు నెలల పాటు గణనాథుని విగ్రహాలు, మిగిలిన ఆరు నెలలు తీర్థాల్లో రకరకాల చిన్నచిన్న బొమ్మలు విక్రయించి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

రాజస్థాన్ నుంచి కడియ మట్టి తీసుకువచ్చి

వినాయక విగ్రహాల్లో వినియోగించే కడియ మట్టి, వైట్ మట్టి (ప్లాస్టర్ ఆఫ్ పారిస్)ని రాజస్థాన్ నుంచి, కొబ్బరి పీచుని యానాం, కోనసీమ జిల్లా నుంచి తీసుకువస్తారు. సాధారణ మట్టిని స్థానికంగా కొనుగోలు చేస్తారు. ఒక టన్ను కడియ లేదా వైట్ మట్టి రూ.3వేలు నుంచి 4వేలు వరకు ఉంటుంది. విగ్రహం రూపును వీరు కేవలం ఒక రోజులోనే తయారు చేస్తారు. తుది మెరుగులు దిద్ది రంగులు వేయడానికి, విగ్రహంపై కొనుగోలుదారులు కోరిన విధంగా మార్పులు చేయడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని చెప్తున్నారు. రెండు అడుగులు నుంచి 15 అడుగుల ఎత్తు వరకు గల విగ్రహాలను వీరు తయారు చేస్తారు. సాధారణ మట్టితో విగ్రహాలు తయారు చేస్తున్నా వీటికి ఆర్డర్లు తక్కువగా ఉండడంతో చవితికి దగ్గర చేసి వీటిని తయారు చేస్తారు.

ఆరు నెలల ముందు నుంచే

వినాయక చవితికి అవసరమైన విగ్రహాల తయారీని ఆరు నెలలు ముందుగానే ప్రారంభిస్తారు. ఇందుకు అవసరమైన ముడి సరుకులను ఆర్డర్ ఇచ్చి తెప్పించుకుంటారు. ముందు ఏడాది విక్రయాలు సాగిన తీరుని బేరీజు వేసుకుని ఏయే రకాల విగ్రహాలు తయారు చేయాలో నిర్ణయించుకుంటారు. వినాయక చవితికి వారం మాత్రమే ఉండడంతో ఇప్పటికి తయారు చేసిన విగ్రహాలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఫినిషింగ్ టచ్‌లకే అధిక సమయం పడుతోందని కార్మికులు తెలిపారు. ముందుగా ఆర్డర్లు ఇచ్చిన వారికి తయారు చేసి ఇస్తామని, మిగిలిన విగ్రహాలను వచ్చిన వారికి వచ్చినట్లు విక్రయిస్తామన్నారు. విగ్రహాలకు తుది మెరుగులు దిద్ది వారం, పది రోజుల ముందు రంగులు వేస్తామని తెలిపారు. ఆరు నెలల్లో వందకి పైగా విగ్రహాలు తయారు చేస్తామని, డిమాండ్ ఉంటే ఇంకా అధికంగా సిద్ధం చేస్తామని చెప్పారు.

దశాబ్దానికి పైగా ఇదే వృత్తిలో

రాజస్థాన్ నుంచి సుమారు 200కి పైగా కుటుంబాలు విగ్రహాల తయారీలో నైపుణ్యాన్ని సంపాదించాయి. వీరు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడి అక్కడ విగ్రహాలు తయారు చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో పిఠాపురం, పెద్దాపురం, తుని, కాకినాడ, యానాం-తాళ్లరేవు ప్రాంతాల్లోను, కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వీరు ఖాళీ స్థలాలు అద్దెకు తీసుకుని కుటుంబాలతో సహా అక్కడే ఉంటున్నాయి. పిల్లలను ఇక్కడే చదివిస్తున్నారు. పిఠాపురం పట్టణ శివారులోని 216 జాతీయ రహదారి చెంతనే రెండు కుటుంబాలు నివాసముంటూ విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఎనిమిది మంది ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి 12 సంవత్సరాలు కాగా, పిఠాపురం వచ్చి నాలుగు సంవత్సరాలు దాటింది.

విగ్రహాలు లేదంటే బొమ్మలు

చవితికి గణనాథుని విగ్రహాలు తయారు చేసిన తర్వాత వీరు మిగిలిన ఆరు నెలలు బొమ్మలు, చిన్నచిన్న దేవుని విగ్రహాలను తయారు చేస్తారు. వీటిని వివిధ ప్రాంతాల్లో జరిగే తీర్థాలకు తీసుకువెళ్లి విక్రయిస్తారు. కొందరు ప్రత్యేకంగా వారికి కావాల్సిన రీతిలో విగ్రహాలకు ఆర్డర్లు ఇస్తే వాటిని తయారు చేస్తారు. విగ్రహాలు, బొమ్మల తయారీ, విక్రయాల ద్వారా కుటుంబానికి గతంలో నెలకు రూ.50వేలు వచ్చేదని, ఇప్పుడు ముడిసరుకుల ధర పెరగడంతో అది సగానికి పడిపోయిందని కార్మికులు తెలిపారు. ఈ ఏడాదైనా ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో విగ్రహాల అమ్మకం బాగా జరగాలని ఆశిస్తున్నట్టు వారు చెప్పారు.





విగ్రహాల తయారీయే ఆధారం

అమరారామ్, పాలి జిల్లా, రాజస్థాన్

వినాయక విగ్రహాల తయారు చేసి విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయమే మా కుటుంబాలకు ఆధారం. ఏటా ఆరు నెలలు ఇదే పనిలో ఉంటాం. మిగిలిన సమయంలో బొమ్మలు తయారు చేసి విక్రయిస్తాంటాం. మా కుటుంబాలు ఇక్కడే స్థిరపడ్డాయి. పిల్లల చదువులు ఇక్కడే సాగుతున్నాయి. ఎప్పుడైనా ఫంక్షన్లు జరిగినప్పుడు మాత్రమే రాజస్థాన్ వెళ్తాము.



పూజల్లో మా గణనాథులు ఉండడం ఆనందదాయకం

బికారామ్, పాలి జిల్లా, రాజస్థాన్

మా చేతిలో రూపుదిద్దుకున్న గణనాథులు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మందిరాల్లో పూజలు అందుకోవడం ఆనందదాయకం, పూర్వజన్మసుకృతం. మా కుటుంబ సభ్యులందరూ ఇదే పనిలో నిమగ్నమై ఉంటాం. తయాలో సంప్రదాయానికి పెద్ద పీట వేస్తాం. ఏటేటా భారీ విగ్రహాలకు డిమాండ్ పెరుగుతోంది. ముడిసరుకుల ధరల పెరిగిన రీతిలో విగ్రహాల ధరలు పెరగకపోవడంతో మాకు వచ్చే ఆదాయం తగ్గుతోంది.


ధవళేశ్వరం వద్ద దిగువకు వదులుతున్న వరద నీరు


శబరి బ్రిడ్జిని ఆనుకుని ప్రవహిస్తున్న వరద ప్రవాహం

ఉధృతంగా గోదావరి

- ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా పెరుగుతున్న నీటిమట్టం
- భద్రాచలం వద్ద మొదటి హెచ్చరిక జారీ

ధవళేశ్వరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రవాహం నుంచి వస్తున్న వరద నీటితో ధవళేశ్వరంవద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం వరకు తగ్గిన నీటిమట్టం 10అడుగులకు చేరుకుని 16 గంటల పాటు నిలకడగా కొనసాగింది. ఈ సమయంలో కాటన్ బ్యారేజ్ నుంచి 7.50లక్షల క్యూ సెక్కులు సముద్రంలోకి ప్రవహించింది. ఆపై బుధవారం ఉదయం 10గంటల నుంచి స్వల్ప పెరుగుదల నమోదైంది. సాయంత్రానికి 10.30 అడుగులకు చేరుకుంది. ఆపై నీటిమట్టం వేగంగా పెరుగుతూ రాత్రి 9గంటలకు 10.70 అడుగులకు చేరుకోగా 8,40,754 క్యూసెక్కులు సముద్రంలోకి వదిలేశారు. అర్ధరాత్రి దాటిన తరువాత మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు నీటిమట్టం చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

అంతటా అప్రమత్తత

గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో ఫ్లడ్ కన్జర్వేటర్, హెడ్‌వర్క్స్ ఈఈ శ్రీనివాసరావు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఫ్లడ్ సెక్షన్ అధికారులు, ఫ్లడ్ సూపరింటెండెంట్ విధుల్లో చేరివారికి కేటాయించిన రూట్లలో విధులు నిర్వహిస్తున్నారు. ఫ్లడ్ స్టోర్‌లో ఫ్లడ్ మెటీరియల్‌ను సిద్ధం చేశారు. ఔట్‌ఫాల్ స్లూయిస్‌ల వద్ద వరద నీరు ప్రవేశించకుండా తగుచర్యలు చేపడుతున్నారు.

● ఎగువున భద్రాచలం వద్ద బుధవారం ఉదయం 9గంటలకు నీటిమట్టం 43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆపై క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం రాత్రి 9గంటల సమయానికి 47.70 అడుగులకు చేరుకుని రెండో ప్రమాద హెచ్చరిక దిశగా పెరుగుతోంది.

ప్రమాద హెచ్చరికలు ఇవే

ధవళేశ్వరంవద్ద కాటన్ బ్యారేజ్ ద్వారా 10 లక్షల క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తూ ఉండగా నీటిమట్టం 11.75 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. నీటి మట్టం 13.75అడుగులకు చేరి 13లక్షల క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తూ రెండో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. నీటి మట్టం 17.75అడుగులకు చేరి 18లక్షల క్యూసెక్కులు పైబడి వరద నీరు ప్రవహిస్తూ ఉంటే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తూ ఉంటారు. నీటిమట్టం రెండో ప్రమాద హెచ్చరిక దాటిన తరువాత సర్కిల్ ఎస్‌ఈ ఫ్లడ్ కన్జర్వేటర్‌గా వ్యవహరిస్తారు.

● భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది.

ఎగువ నీటిమట్టాలు ఇదే

ఎగువ ప్రాంతాల్లో నీటిమట్టం పెరుగుదల వేగం నెమ్మదించింది. బుధవారం సాయంత్రానికి కాళేశ్వరంవద్ద నీటిమట్టం 12.82మీటర్లుగా నమోదుకాగా, పేరూరువద్ద 17.44మీటర్లు, దుమ్ముగూడెంవద్ద 12.80 మీటర్లు, భద్రాచలంవద్ద 46.60 అడుగులు, కూనవరంవద్ద 18.40 మీటర్లుకుంటవద్ద 9.70మీటర్లు, పోలవరంవద్ద 11.78 మీటర్లు, రాజమహేంద్రవరం రైల్వే బ్రిడ్జివద్ద 15.55మీటర్లుగా నీటిమట్టాలు నమోదయ్యాయి.

పెరుగుతున్న శబరి గోదావరి

● ముంపు మండలాల్లో అల్లూరి జిల్లా ఎస్పీ పర్యటన

సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి

● అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

చింతూరు: డివిజన్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం మండలాల్లో ముంపు ప్రాంతాలలో అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన లోతట్టు వాసులకు అధికారులకు పలు సూచనలిచ్చారు. ప్రధానంగా వరద ప్రభావం ఉన్న ప్రతి గ్రామం నుంచి బాధితులు సురక్షిత ప్రాంతాలకు సకాలంలో తరలి వెళ్లాలన్నారు. ఈ మేరకు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. చింతూరు ఐటీడీఏలో ఏర్పాటుచేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ పనితీరుని ఆయన పరిశీలించారు. ఎస్పీ వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఓఎస్డీ జగదీష్ హడహళి, ఏఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, చింతూరు సీఐ గోపాలకృష్ణ, ఎటపాక సీఐ కన్నపరాజు అధికారులు వున్నారు.



చింతూరు: సోకిలేరు వాగు దాటి సంతకు వెళుతున్న గిరిజనులు, కమాండ్ కంట్రోల్ రూమ్‌ని పరిశీలిస్తున్న అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

చింతూరు: గోదావరి, శబరినదుల ఉధృతి మళ్లీ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి రాత్రి ఎనిమిది గంటలకు 47 అడుగులు దాటి ప్రవహిస్తోంది. అదే దశలో చింతూరువద్ద శబరి నది 33అడుగుల మేర ప్రవహిస్తోంది. బుధవారం ఉదయం నుంచి గోదావరిఉధృతి పెరుగుతుండడంతో ఆ నీరంతా కూనవరం వద్ద శబరికి ఎగపోటునిస్తోంది. దీంతో బుధవారం ఉదయం వరకు తగ్గిన శబరి నది ఉధృతి సాయంత్రం నుంచి తిరిగి పెరగడం మొదలైంది. దీంతో ఒడిస్సాకు వెళ్లే 30వ నెంబరు జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అదే దశలో చీకటి వాగు, సోకిలేరు వాగు పొంగడంతో చింతూరు-వరరామచంద్రపురం మండలాల నడుమ రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు-కూనవరం నడుమ కొండ్రాజుపేట వద్ద ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో ఈ రెండు మండలాల నడుమ కూడా రాకపోకలు నిలిచిపోయాయి. మొత్తంమీద మూడోరోజు కూడా చింతూరు మండలంలో 16 గ్రామాలు జల దిగ్బంధనంలోనే మగ్గుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు చెందిన బాధితులు బుధవారం వారాంతపు సంతకు నాటు పడవల మీదుగా వాగులు దాటి వచ్చి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకున్నారు.

జల దిగ్బంధంలో 30 గ్రామాలు

వీఆర్‌పురం: వారం రోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీవర్షాలకు గోదావరి, శబరినదులు ఉగ్రరూపం దాల్చాయి. దీంతో వరదనీరు గ్రామాల్లోని ప్రధాన రహదారుల పైకి గోదావరి వరదనీరు చేరడంతో రాకపోకలు నిలిచాయి. ఈ వరదనీరు కారణంగా 30 గ్రామాలు పైగానే జలదిగ్బంధంలో ఉన్నాయి.

భూవిజ్ఞాన శాస్త్రాల్లో పట్టు సాధించాలి

● జియోసైన్సస్ విభాగాధిపతి ఆచార్య శ్రీనివాసరావు

దివాన్‌చెరువు, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): జియోసైన్సస్ విద్య, పరిశోధనలలో విద్యార్థులు పట్టు సాధించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జియోసైన్సస్ విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థానాలను అధిరోహించాలని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జియోసైన్సస్ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు అండ్ మహదేవన్ మెమోరియల్ అవార్డులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. దీనికి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మైక్రోపాలియంటాలజీ అప్లికేషన్ నైపుణ్యంపై స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నామన్నారు. జియోసైన్సస్‌లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు మెమోరియల్ అవార్డులను అందజేస్తామన్నారు. పీఎం ఉషా పథకంలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నామని చెప్పారు. చెన్నై ఎఎన్జీసీ పూర్వచీఫ్ జియాలజిస్ట్ ఎ.నల్లపరెడ్డి మాట్లాడుతూ శాస్త్రరంగంలో డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు అందించిన సేవలను ప్రశంసించారు. డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు స్మారక అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు ఆయనను అనుసరిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ఆచార్య ఎస్.ఎస్. హాస్సేన్ మాట్లాడుతూ ఆచార్య మహదేవన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆ తరువాత డాక్టర్ డిఎస్ఎన్ రాజు మెమోరియల్ అవార్డులు మొదటి సంవత్సరంలో సబ్జెక్టులో మొదటిస్థానం పొందిన 2022 బ్యాచ్ విద్యార్థి యార్లగడ్డ నాగసాయి, ద్వితీయస్థానం పొందిన మానేపల్లి బ్లెస్సీ, 2023లో మొదటి రెండు స్థానాలు పొందిన ఆముదల విజయకుమార్, నందివాడ తేజస్వినికి అందజేశారు. మహదేవన్ అవార్డును 2022 బ్యాచ్ యార్లగడ్డ నాగసాయి, 2023 బ్యాచ్ కీర్తి షాతనకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, పి.ఎం.ఉషా కోఆర్డినేటర్ కె.రమణేశ్వరి, అధ్యాపకులు కె.వి.స్వామి, కె.నూకరత్నం, డి.వి.తేజ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తక్షణం బీసీ కులగణన చేపట్టాలి

● బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు డిమాండ్


ఐక్యత చాటుతున్న బీసీ సంఘ నాయకులు

కాకినాడ సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తక్షణం బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శొంటి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడ కొండయ్యపాలెంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అట్టడుగున ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టకపోవడంతో రాజకీయంగా అవకాశాలు కోల్పోతున్నా రన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 139 ఉప కులాలు గల బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలను అత్యధికంగా చట్టసభలకు పంపించడమే లక్ష్యంగా అందరూ పని చేయాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యనమదల రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జిల్లాలో బీసీలకు చాలా అన్యాయం జరుగుతోందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యేగా మూడుసార్లు నెగ్గిన వనమాడి కొండబాబు క్యాబినెట్ హోదాలో మంత్రి పదవి ఇవ్వాలన్నారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మికి రాష్ట్రస్థాయి చైర్‌పర్సన్ పదవి కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రవికి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ప్రకటించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పెంకే రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి త్రిమూర్తులు, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనుసూరి సతీష్, నాయకులు కొండా వినాయక్, కొప్పిశెట్టి చంద్రమౌళి, చొక్కా జగన్, కాదా శివరామకృష్ణ, రాయుడు దుర్గ, పెంకే వెంకటలక్ష్మి, మట్టపర్తి మోన, రచ్చ ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, కోనసీమజిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2025-26 సంవత్సరానికి 3వ విడత ప్రవేశం కోసం ఈనెల 26లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, కాకినాడ, కోనసీమజిల్లాల కన్వీనర్ ఎం.వేణుగోపాలవర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థి ఏ ఐటీఐలో చేరాలో దానిని తప్పనిసరిగా ఆన్‌లైన్ అప్లికేషన్‌లోనే ఎంపిక చేసుకోవాలన్నారు. మొదటి, రెండవ విడతల్లో సీట్లు రాని వారు తప్పనిసరిగా మూడో విడత ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ అయిన అభ్యర్థులందరూ ప్రభుత్వ/ప్రైవేటు ఐటీఐల్లో ఈనెల 27వ తేదీలోపు సర్టిఫికెట్ వెరిఫికేషన్, అప్రూవల్ చే యించుకోవాలన్నారు. అలా చేయని వారు కౌన్సెలింగ్‌కు అర్హులు కాదన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సందేహాలు ఉంటే 0884-2348182/9440408182లో సంప్రదించాలని కోరారు.


శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయ స్వామి, నృసింహ సరస్వతి

నేటి నుంచి శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు

● వారం రోజులు ప్రత్యేక పూజలు

పిఠాపురం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా శ్రీపాదుని జన్మస్థానంగా విరాజిల్లుతున్న కాకినాడజిల్లా పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానంలో గురువారం నుంచి ఈనెల 27వ తేదీ వరకు శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు జరుగనున్నాయి. వారంరోజులు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈఉత్సవాల్లో పాల్గొనేందుకు మహారాష్ట్ర, గోవా, ఉత్తరాదితో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా తరలివస్తారు. వీరికోసం ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మహా సంస్థానంలో సద్గురు సజ్జనగడ రామస్వామి దివ్య ఆశీస్సులతో వేదోక్త విధి అనుసరించి సప్తాహదీక్షతో శ్రీపాద జయంతి ఉత్సవాలు గురువారం ప్రారంభమయవుతాయి. ఉదయం శ్రీపాదశ్రీవల్లభుల వారికి గ్రామోత్సవం నిర్వహిస్తారు. 21 నుంచి 27 వరకు ప్రతిరోజూ ఉదయం మహాగణపతి పూజ, కలశస్థాపన, శ్రీపాద శ్రీవల్లభుల వారి మహిమాన్విత దివ్యపాద పద్మాలకు మహన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, శ్రీసూక్త, పురుష సూక్తాలతో సహస్ర నామార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, వేదపారాయణ, తీర్థ ప్రసాద వినియోగం, ఋత్విక్కులచే దత్త మూలమంత్ర అనుష్టానము, గణపతి అధర్వ ఉపనిషత్ పారాయణ, శ్రీగురుచరిత్ర పారాయణ, శ్రీపాద శ్రీవల్లభ చరిత్ర పారాయణ జరుగుతాయి. సాయంత్రం 4గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన, దత్త మంత్ర హోమం, సాయంత్రం 5గంటలకు శ్రీపాద శ్రీవల్లభుల వారి దివ్య పాద పద్మాలకు వివిధ హారతులు, స్వామివారికి పల్లకి సేవ, సాయంకాలార్చన, మంగళహారతి నిర్వహిస్తారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 21న శ్రీపాదశ్రీవల్లభులకు సర్వపుష్ప పూజ, 22న సహస్ర చామంతి పూజ, 23న లక్ష తులసిఅర్చన, 24న సహస్ర లిల్లీ పుష్ప పూజ, 25న లక్ష బిల్వార్చన, 26న సహస్ర గులాబీ అర్చన, 27న శ్రీపాద జయంతి రోజున పూలంగి సేవ, మారేడుపత్రి పూజ, పూర్ణాహుతి జరుగుతాయి. సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. జయంత్యుత్సవాలకు వచ్చే భక్తుల కోసం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచనలకు అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య తెలిపారు.

ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా ఏపీ

- తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆవిష్కాంధ్ర సాధనలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఓ మైలురాయి
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభ సభలో మంత్రి నిమ్మల



హబ్ ప్రారంభ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి నిమ్మల, కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శ్రీవెంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో ఆవిష్కాంధ్ర సాధన సభ జరిగింది. దీనికి మంత్రి నిమ్మలతోపాటు కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, నన్నయ్య యూనివర్శిటీ వీసీ వి.ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కేవీఆర్‌రావు, ఓఎన్‌జీసీ ప్రతినిధి కేవీకే రాజు, గ్రీన్ కోర్ చైర్మన్ ఐరాంబాబు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. తొలుత మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణం నుంచి సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని డిజిటల్ స్క్రీన్‌పై తిలకించారు. చంద్రబాబు ఇంట్రపెన్యూర్‌పై ఆయన విజనరీని ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. అనంతరం కళాకేంద్రంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. ఆవిష్కాంధ్ర సాధనలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఓ మైలురాయి అని అన్నారు. విజన్ 2020 అంటే ఆనాడు సాధ్యమా అని అనుకున్నారని, కాని ప్రతీ ఇంటికి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌ను తయారు చేయడంలో చంద్రబాబు లక్ష్య సాధకులయ్యారన్నారు. ఇప్పుడు అమరావతి కేంద్రంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ, పరిశ్రమలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లాఅండ్ ఆర్డర్ బాగుండాలని, వాటిని సరిచేసి రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చాలన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. అందులో భాగంగా ఆవిష్కాంధ్ర దిశగా తొలి అడుగు పడడం ఎంతో సంతోషదాయకమన్నారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు.

ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త...

ఈ హబ్ ద్వారా భవిష్యత్తులో ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త పుట్టుకొస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గోదావరి జిల్లాలు వ్యవసాయ ఆధారిత జిల్లాలని, ఈ ఇన్నోవేషన్ హబ్ ద్వారా రానున్నరోజుల్లో పారిశ్రామిక రంగంలోనూ ఈ జిల్లాలు ముందు వరుసలో నిలబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్ల జాబ్ క్యాలెండర్ లేక, డీఎస్సీ నోటిఫికేషన్లు రాక యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరమయ్యారని, ఆనాడు యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ సరిచేసి రాష్ట్రాన్ని ఉద్యోగ, ఉపాధి రంగాలకు కేంద్రంగా మార్చుతున్నారని చెప్పారు.



జ్యోతి ప్రజల్వన చేస్తున్న మంత్రి నిమ్మల



హాజరైన పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు

రాష్ట్రం మరింత ముందుకు...

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ చంద్రబాబు విజన్‌లో భాగంగా ప్రవేశపెట్టిన ఈ ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకువెళ్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును గొప్పగా మలిచేందుకు ఈ ఇన్నోవేషన్ హబ్ ద్వారా సీఎం చంద్రబాబు నాంది పలికారన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు కృషి ఫలితంగానే ఈరోజు దేశవిదేశాలలో మనవాళ్లు మంచి స్థాయిలో ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. తొలుత నన్నయ్య యూనివర్సిటీ వీసీ వి.ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కేవీఆర్ రావు, ఓఎన్‌జీసీ ప్రతినిధి కేవీకే రాజు, గ్రీన్ కోర్ చైర్మన్ ఐ.రాంబాబు మాట్లాడారు. చంద్రబాబు ఆలోచనలో అందరు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, దీనికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని వక్తలు అన్నారు. అనంతరం అందరితో కలెక్టర్ ప్రశాంతి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాకేంద్ర ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను తిలకించారు. సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టీ.సీతారామమ్మూర్తి, రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, తాడేపల్లిగూడెం ఎన్ఐటీ ప్రతినిధి రవికిరణ్ శాస్త్రి, వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధి డీన్ డాక్టర్ ఎస్.సూర్యకుమారి, పారిశ్రామికవేత్తలు,ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



స్టాల్స్‌ను తిలకిస్తున్న మంత్రి, కలెక్టర్

దంపతుల దారుణ హత్య

హంతకుడు అల్లుడే

- కత్తితో నరికేసిన వైనం
- తప్పించుకున్న కుమార్తె
- తూర్పుగోదావరి జిల్లా ఘంటావారిగూడెంలో ఘటన



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్



హత్యకు గురైన ఏకుల బాబూరావు, శారద (ఫైల్‌ఫొటో)



రోదిస్తున్న కుమార్తె నాగేశ్వరి



హత్య చేసిన కోటేశ్వరరావు (ఫైల్‌ఫొటో)

నల్లజర్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటావారిగూడెంలో బుధవారం అత్తమామలను అత్యంత కర్కశంగా అల్లుడు కత్తితో నరికి చంపిన వైనమిది. ఘంటావారిగూడెం గ్రామానికి చెందిన ఏకుల బాబూరావు(55), శారద(50) దంపతులకు నాగేశ్వరి, అప్పారావు సంతానం. నాగేశ్వరికి ఏలూరు జిల్లా దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామానికి చెందిన మారిది కోటేశ్వరరావుతో 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి లోకేష్, గిరీష్ ఇద్దరు కుమారులు. నాగేశ్వరికి భర్తతో ఏడాది కిందట విభేదాలు రావడంతో అత్తింటి నుంచి పుట్టింటికి ఇద్దరు కుమారులతో వచ్చి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. గత నెల భర్త కోటేశ్వరరావు వచ్చి అందరినీ చంపేస్తానని బెదిరించడంతో ఇరుగుపొరుగు వారిని పిలవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు బైక్‌పై వచ్చి తన వెంట తెచ్చుకున్న కత్తితో బయట ఉన్న అత్త శారదను అత్యంత పాశవికంగా పీక కోశాడు. తన కళ్ల ఎదుటే ఈ దారుణం చూసిన భర్త బాబూరావు తప్పించుకునేందుకు లోపలికి వెళుతుండగా ఇంటి ఆవరణలో కత్తితో ఆయన పీక కోశాడు. ఇద్దరు రక్తపు మడుగులో కొట్టుకుని అక్కడికక్కడే మృతి చెందారు. భార్యను చంపేందుకు ప్రయత్నించగా తలుపులు వేసుకుని కేకలు వేయడంతో కోటేశ్వరరావు అక్కడ నుంచి పారి పోయాడు. సంఘటన జరిగిన వెంటనే కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ బాలశౌరి, దేవరపల్లి సీఐ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ వృద్ధ దంపతులు ఘంటావారిగూడెం సెంటర్‌లో హోటల్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఈ దారుణ ఘటనతో గ్రామస్తులు భయాందోళన చెందారు. హత్య చేసిన నిందితుడు కోటేశ్వరరావును 24గంటలలోపు పట్టుకుని కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ దేవకుమార్ తెలిపారు.

సూచించిన ప్రదేశాల్లోనే గణేష్ నిమజ్జనం

మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి : ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్

అంతర్వేది, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సూచించిన ప్రదేశాల్లోనే గణేష్ విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలు చేపట్టాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టంచేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి పోలీసుస్టేషన్‌కు బుధవారం ఆయన విచ్చేశారు. తొలుత పోలీసుస్టేషన్ వద్ద గౌరవ వందనం స్వీకరించగా జిల్లా ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ మురళీమోహన్ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. లాకప్, స్టేషన్‌ను పరిశీలించి ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న గణేష్ నవరాత్రులను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మండపాల వద్ద భక్తి గీతాలు ఆలపిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్రమ విద్యుత్ సరఫరాలు లేకుండా మండపాల వద్ద ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. పోలీసు, కలెక్టర్‌ల ఆదేశాల మేరకు సూచించిన ప్రదేశాల్లో మాత్రమే నిమజ్జన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ నిమజ్జన కార్యక్రమాలు చేపట్టకుండా ప్రమాదాలకు చెక్ పెట్టాలన్నారు. అలాగే కోనసీమ జిల్లాలో కూడా అన్ని స్టేషన్లలో ఉద్యోగాల భర్తీకి సన్నద్ధం చేశామన్నారు. ప్రధానంగా గంజాయి సేవించడం, రవాణాపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకు లావాదేవీలు జరిపేటప్పుడు అనుమానితులకు సమాచారం ఇవ్వకుండా ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఇళ్ల వద్ద దోపిడీలకు పాల్పడుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. గ్రామాల రక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐ నరేష్, ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సఖినేటిపల్లి పోలీసుస్టేషన్‌లో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్

పిఠాపురం ఆడపడుచులకు పవన్ కానుక

రేపు పాదగయలో పదివేల చీరలు, పసుపు, కుంకుమ అందజేత



ప్యాంకింగ్ చేసిన చీరలు, పసుపు, కుంకుమ

పిఠాపురం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ ఆడపడుచులకు డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ శ్రావణ మాస కానుక పంపారు. పిఠాపురం పాదగయ క్షేత్రంలో శుక్రవారం జరిగే సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనే మహిళలకు అందించేందుకు పదివేల చీరలు, పసుపు, కుంకుమ సమకూర్చారు. చీరలు, పసుపు, కుంకుమ బుధవారం పిఠాపురం చేరుకోగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరమహిళలు ప్యాకింగ్ చేసి పంపిణీకి సిద్ధంగా ఉంచారు. క్షేత్రంలో శుక్రవారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకూ 5 బ్యాచ్‌లుగా వ్రతాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ప్రతి బ్యాచ్ లో వేయి మంది నుంచి 1500మంది వరకూ వ్రతాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. వ్రతాల్లో పాల్గొన్న వారితో పాటు అక్కడకు వచ్చేవారికి చీరలు అందిస్తారు. వ్రతాల టిక్కెట్లు గురువారం నుంచి జారీ చేస్తామని జనసేన వర్గాలు వెల్లడించాయి. వరలక్ష్మి వ్రతాల క్యూలైన్లు, బారికేడ్లను కాకినాడ ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ పరిశీలించారు.

అన్నవరంలో రేపు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు

అన్నవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం పుణ్యక్షేత్రంలో ఈ నెల 22న చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా భక్తులు ఉదయం 8గంటలకు స్వామివారి నిత్యకల్యాణమండపం వద్దకు చేరుకోవాలని కోరారు. విచ్చేసే భక్తులు కొబ్బరికాయ, అరటిపళ్లు, విడిపూలు తీసుకుని వస్తే మిగిలిన పూజాద్రవ్యాలను, అమ్మవారి రాగిరూపు దేవస్థానం ఆధ్వర్యంలో సమకూర్చడం జరుగుతుందని ప్రకటనలో తెలిపారు.

భూ పరిపాలనా కమిషనర్, గిరిజన సంక్షేమ కార్యదర్శికి జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు

రంపచోడవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూ పరిపాలనా ముఖ్య కమిషనర్, గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ కార్యదర్శికి జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. రంపచోడవరంలో ఆక్రమణల తొలగింపు పేరుతో నివాస గృహాలను కూల్చేసిన వ్యవహారంలో గిరిజనులకు కూడా నష్టం కలిగించారంటూ రెవెన్యూ, ఐటీడీఏ అధికారులపై రంపచోడవరానికి చెందిన వై.సుభాష్ చంద్రబోస్ జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. నివాస గృహాలు, ఇతర నిర్మాణాలను కూల్చివేసే విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ఇక్కడి అధికారులు వ్యవహరించి గిరిజనులకు నష్టం చేకూర్చారన్నారు. ఆయన ఫిర్యాదును విచారణకు స్వీకరించిన కమిషన్ భూ పరిపాలనా ముఖ్య కమిషన్, గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదులోని ఆరోపణల నేపథ్యంలో తీసుకున్న చర్యలపై కమిషన్‌కు 30 రోజుల వ్యవధిలో నివేదిక సమర్పించాలని, లేనిపక్షంలో ఈ ఇద్దరు ఉన్నతాధికారులు వ్యక్తిగతంగా కమిషన్ ముందుకు హాజరుకావాల్సి ఉంటుందని కమిషన్ తన నోటీసులో పేర్కొంది.

పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపు

అన్నవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో సుమారు 350 మంది పారిశుధ్య కార్మికుల జీతాలు బుధవారం పూర్తిస్థాయిలో వారి అకౌంట్‌లో జమ అయ్యాయి. గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్ సంస్థ ద్వారా ఈ చెల్లింపులు జరిగాయి. 2నెలల జీతాలు పెండింగ్‌లో ఉండగా బుధవారం దేవస్థానం కాంట్రాక్ట్ సంస్థకు అందజేసిన కొద్ది నిమిషాల్లోనే సుమారు రూ.70 లక్షలను 350 మంది కార్మికులకు జమ చేసినట్టు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

నేటి నుంచి దిండి-చించినాడ వారధిపై రాకపోకలు బంద్

అమలాపురం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): 216 జాతీయ రహదారిపై దిండి-చించినాడ మధ్య ఉన్న వారధి మరమ్మతుల కారణంగా ఈ నెల 21 నుంచి 3రోజుల పాటు ట్రాఫిక్‌ను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్టు కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ వెల్లడించారు. ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు వంతెన మరమ్మతుల దృష్ట్యా ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయాలని పోలీసుశాఖను ఆదేశించారు. ప్రస్తుతం మరమ్మతులకు సంబంధించిన కీలక అంశాల పరిశీలనలో భాగంగా 3 రోజుల పాటు ట్రాఫిక్‌ను నిషేధించినట్టు తెలిపారు. దిండి-చించినాడ మధ్య ప్రయాణించే వాహనదారులు ఈ విషయాన్ని గ్రహించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రవాణా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఘంటావారిగూడెంలో అశ్లీల నృత్యాలు, మద్యం పార్టీ

పోలీసుల దాడి
25 మంది పురుషులు, ముగ్గురు యువతుల అరెస్ట్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్

నల్లజర్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటావారిగూడెం శివారు గుణ్ణం సురేష్ కొబ్బరితోటలో మంగళవారం రాత్రి 25 మంది పురుషులు, ముగ్గురు యువతులతో కలసి అశ్లీల నృత్యం చేస్తుండగా నల్లజర్ల సీఐ బాలశౌరి తన బృందంతో దాడి చేసి వారిని అరెస్ట్ చేసినట్టు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. బుధవారం నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గుణ్ణం సురేష్, వెజ్జు వెంకట దుర్గా సుబ్బారావు, ఆగసిస్త నాగ వెంకట దుర్గాప్రసాద్, కిలపర్తి దుర్గాశ్రీనివాస్ మరో 21మంది, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువతులతో కలిపి గుణ్ణం సురేష్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరితోటలో పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తోటలో 'యు' ఆకారంలో టేబుల్స్ వేసుకుని పురుషులు మద్యం సేవిస్తుండగా, యువతులు ఆ ఖాళీ ప్రదేశంలో అశ్లీల నృత్యాలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4 మద్యం బాటిళ్లు, రూ.10 వేలనగదు, ఆరు కార్లను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. గతేడాది ఆగస్టు 16న కూడా వీరు ఇదేవిధంగా యువతులను తీసుకుని వచ్చి డ్యాన్స్ చేస్తుండగా వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరిలో వెజ్జు వెంకటదుర్గా సుబ్బారావుపై ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని, వీరిని అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్టు చెప్పారు.

ద్రాక్షారామలో చైన్‌స్నాచింగ్

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

ద్రాక్షారామ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామలో చైన్ స్నాచర్ మహిళ మెడలో 6 కాసుల బంగారం పుస్తెలతాడు చోరీ చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాయపాలెం లో లిటిల్‌రోజ్ పాఠశాలలో తంగిరాల జయసంతోషి విష్ణు ప్రియ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తోంది. బుధవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో విధులు ముగించుకుని స్కూటీపై ఇంటికి వెళుతుండగా ద్రాక్షారామ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం దాటిన తరువాత మోటార్ సైకిల్‌పై వచ్చిన ఒక వ్యక్తి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలు తాడు లాక్కుని వెళ్లిపోయాడు. విష్ణుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీలకు మార్గదర్శకాలు జారీ

కాకినాడ రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసినట్టు కాకినాడ డీఈవో పి.రమేష్ తెలిపారు. వాటి ప్రకారం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు స్పౌజ్, మ్యూచువల్ ప్రాతిపదికపై లీప్ యాప్ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 21 నుంచి 24 వరకూ ఆన్‌లైన్‌లో బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవడం, వాటి ప్రింటవుట్లను సంబంధిత మండల విద్యాశాఖాధికారికి సమర్పించాలన్నారు. 22 నుంచి 25 వరకూ ఎంఈవో ద్వారా దరఖాస్తు ప్రింటవుట్‌ను స్వీకరించడం, ధృవీకరించడం, 23 నుంచి 26వరకూ జిల్లా విద్యాశాఖాధికారితో ధృవీకరణ, 27న పాఠశాల విద్య డైరెక్టర్‌కు సమర్పణ, 28 నుంచి 29 వరకూ పాఠశాల విద్య డైరెక్టర్ ధృవీకరణ, తుది నిర్ధారణ, ఈనెల 30న ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు.

వాడపల్లి వెంకన్న హుండీల ఆదాయం రూ.1.42 కోట్లు

బంగారం 23 గ్రాములు, వెండి 670 గ్రాములు, 10 దేశాల 46 కరెన్సీ నోట్లు

ఆత్రేయపురం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా వాడపల్లిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. పర్యవేక్షణాధికారులు వి.సత్యనారాయణ, టీవీఎస్ఆర్ ప్రసాద్.డి.సతీష్‌కుమార్ పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. 28 రోజులకుగాను ఆలయ ప్రధాన హుండీల ద్వారా రూ.1,19,58,204, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.22,58,603 వెరసి రూ.1,42,16,807 ఆదాయం లభించింది. బంగారం 23 గ్రాములు, వెండి 670 గ్రాములు, 10 దేశాలకు సంబంధించి 46 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్టు ఆలయ ఉప కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. లెక్కింపులో అర్చకులు, సేవకులు, దేవస్థాన సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి



నీటికుంటలో గంబూషియా చేపలు వదులుతున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది

దోమల నియంత్రణకు చర్యలు

• జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దోమల అభివృద్ధి నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ ఏ.జ్ఞానశ్రీ, సిబ్బంది సర్ రోనాల్డ్‌రాస్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజవోలు గ్రామంలోని చెరువులో గంబూషియా చేపలు వదిలే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్రిటీష్ వైద్యుడు సర్ రోనాల్డ్‌రాస్ 1897లో సికింద్రాబాద్‌లోని పరిశోధనాసంస్థలో ఆడ ఎనాఫిలిస్ దోమ జీర్ణాశయంలో ప్లాస్మోడియం పరాన్నజీవిని గుర్తించారని, ఈ ఆవిష్కరణ గౌరవార్థం ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతి ఏటా ఆగస్టు 20న ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. జిల్లావ్యాప్తంగా చెరువులు, నీటి కుంటల్లో 3లక్షల 50 వేల గంబూషియా చేపలను వదలి దోమలను నియంత్రించే కార్యక్రమం చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సినేషన్

బిక్కవోలు: కొంకుదురు పీహెచ్‌సీ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు బుధవారం వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపట్టినట్లు వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈసందర్భంగా పందలపాక ఉన్నత పాఠశాలలోని పదోతరగతి, ఇంటర్ విద్యార్థులు 150మందికి టీడీ ఇంజెక్షన్‌లు, అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లోని 5వ తరగతి విద్యార్థులకు డీపీటీ సెకండ్ డోస్‌లు ఇచ్చామన్నారు. బిక్కవోలు ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల అంతం

గోకవరం: పరిసరాల పరిశుభ్ర తతోనే వ్యాధులను అంతమొందించవచ్చని పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఎంపీ అసోసియేషన్ మండల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గోకవరంలో ర్యాలీ చేపట్టారు. సంఘం జిల్లా కోశాధికారి పి.చిన్ని అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ప్రభాకరరావు హాజరై మాట్లాడారు. అనంతరం కేర్ ఆసుపత్రి నుంచి దేవీచౌక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, కరాసు లక్ష్మణరావు, ఎం.నాగేశ్వర రావు, కాసాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే గోకవరంలో దాసరి తమ్మన్నదొర ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ సమక్షంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

తుని, బిక్కవోలు రూట్లలో

మహిళా ప్రయాణికుల రష్

• అదనంగా 25 మంది తాత్కాలిక డ్రైవర్లు నియామకం
• ఇతర డిపోల నుంచి ఐదు బస్సులు రప్పించిన ఆర్టీసీ అధికారులు

రాజమహేంద్రవరంఅర్బన్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్త్రీ శక్తి - ఉచిత ప్రయాణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఆర్టీసీ అధికార యంత్రాంగం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తోంది. రోజు రోజుకూ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడంతో దానికి అనుగుణంగా అవసరమైన చర్యలు చేపడుతోంది. బుధవారం కొత్తగా 25 మంది తాత్కాలిక డ్రైవర్లను విధుల్లోకి తీసుకున్నారు. గురువారం నుంచి డ్యూటీ ఎక్కుతారు. వీరికి గత మూడు రోజులుగా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రయాణికుల సంఖ్య భారీగా పెరుగుతుండడంతో రష్ తట్టుకోవడానికి కాకినాడ జిల్లా నుంచి మూడు, గుడివాడ నుంచి రెండు బస్సులను రప్పిస్తున్నారు. రాజమహేంద్రవరం-తుని, రాజమహేంద్రవరం-కాకినాడ వయా బిక్కవోలు, అనపర్తి రూట్లలో రష్ ఎక్కువగా పెరిగినట్టు ఆర్టీసీ అధికారులు గుర్తించారు. ఇప్పటికే తుని రూటులో రష్ గుర్తించారు. కాకినాడ వయా బిక్కవోలు రూటును గురువారం సర్వే చేయనున్నారు. దీంతో రెండు రూట్లలోనూ అదనంగా మరిన్ని బస్సులు నడపాలని భావిస్తున్నారు. అలాగే, నిడదవోలు నుంచి కాకినాడకు బస్సులు నడపాలనే ఆలోచన కూడా చేస్తున్నట్టు సమాచారం. మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ప్రయాణపథకం మరింత అందుబాటులోకి తీసుకురావడానికి అదనంగా బస్సులను రప్పిస్తున్నామని, తాత్కాలిక డ్రైవర్లను కూడా నియమించామని జిల్లా ప్రజారవాణా అధికారి మూర్తి తెలిపారు.

వరి పంట సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

• జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు



పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కడియం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి):వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వివిధ దశలలో ఉన్న వరిపంటకు సంబంధించి రైతు లు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు తెలిపారు. బుధవారం జిల్లా వ్యవసాయాధికారి మాధవరావుతోపాటు జిల్లా ఏరువాక కేంద్రప్రధాన శాస్త్రవేత్తలు డా.చల్లా వెంకట నరసింహారావు, డా. మానుకొండ శ్రీనువాస్, మార్టేరు శాస్త్రవేత్తలు డా. పి.రాధిక, డా. ఎస్ వేరోనిక, ఏడీఏ శ్రీనివాసరెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఎస్.జయరామలక్ష్మి, స్థానిక మండల వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్‌తో కలిసి జేగురుపాడు గ్రామంలో వ్యవసాయ పొలాలను సందర్శించారు. నీటమునిగిన వరిచేలలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షపాతం సాధారణస్థితిలో ఉంద ని, ఎక్కడా ముంపునకు గురికాలేదన్నారు. ఈ వర్షం వలన ఆకు ముడత, ఆకు నల్లి పురుగులు కొట్టుకుపోయాయన్నారు. డా. నరసింహరావు మాట్లాడుతూ ఎంటీయూ 1318, పీఎల్‌ఏ 1100, ఎంటీయూ 1262, స్వర్ణ, సంపద స్వర్ణ, ఎంటీయూ 1061, ఎంటీయూ 1064 రకాలు ఐదురోజుల పాటు ముంపును తట్టుకుంటాయన్నారు.

వైద్యానికి రూ.7లక్షలు సీఎం సహాయనిధి ఎల్‌వోసీ మంజూరు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తలకు తీవ్రగాయమై డెల్టా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రూరల్ నియోజకవర్గం కాతేరు గ్రామానికి చెందిన సోము వెంకటేశ్వరరావు వైద్యానికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.7 లక్షల ఎల్‌ఓసీ బాండ్‌ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బుధవారం డెల్టా ఆసుపత్రి వారికి, కుటుంబ సభ్యులకు అందజేశారు. తలకు తీవ్రగాయం కావడంతో సర్జరీ చేయాలని, అందుకు రూ.14 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆయన కుమారుడు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి సహాయం చేయాలని కోరారు. ఈమేరకు సంబంధిత పత్రాలను ఎంపీ పురందేశ్వరి సీఎం సహాయనిధికి పంపించి వైద్యం కోసం ఎల్‌ఓసీ మంజూరు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన సీఎంఓ రూ.7 లక్షలు మంజూరు చేశారని పిక్కి నాగేంద్ర తెలిపారు. బీజేపీ నాయకులు యానాపు ఏసు, తనుబుద్ధి భాస్కర్ రావు, నాగల శివ, పాతూరి రవిశంకర్, బండి సత్యప్రసాద్ పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

• 31న సీట్ల కేటాయింపు
• 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం
• ఆర్ట్స్‌కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు

రాజమహేంద్రవరంఅర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించింది. ఈమేరకు డిగ్రీ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. ఈనెల 31న విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారు. సెప్టెంబరు 1 నుంచి తరగతులు ప్రారంభిస్తారు. కాగా, డిగ్రీ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్లు, ఇతర సందేహాలకు సంబంధించి విద్యార్థుల సౌకర్యార్థం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పదిమంది సభ్యులతో హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత స్పెషల్ కేటగిరీ వెరిఫికేషన్ 25నుంచి 28వ తేదీ వరకూ జరుగుతుందని, వెబ్‌ఆప్షన్లుకు 24నుంచి 28వ తేదీ వరకూ సమయం ఉందని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వానికి ఓసీ విద్యార్థులు రూ.400లు, బీసీవిద్యార్థులు రూ.300లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.200లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని

25న చలో కలెక్టరేట్

రాజమహేంద్రవరంఅర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై.భాస్కర్ కోరారు. ఈమేరకు బుధవారం రాజమహేంద్రవరంలో చలో కలెక్టరేట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లాల్లో చలో కలెక్టరేట్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి కె.జ్యోతి, ఎస్.కనక, కార్తీక్, తేజ పాల్గొన్నారు.

తహసీల్దార్ సంతకం ఫోర్జరీ

• స్థలం ఆక్రమణ
• కేసు నమోదు

బిక్కవోలు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బలభద్రపురానికు చెందిన మండ ఆదిరెడ్డి 2019లో తహసీల్దార్‌గా పనిచేసిన డీఎస్ శర్మ సంతకం ఫోర్జరీ చేసి గ్రామంలోని 52 సెంట్ల నీటి వనరుగల ప్రభుత్వ పోరంబోకు స్థలానికి పట్టా సృష్టించి ఆక్రమించాడు. దీంతో నకిలీ పట్టా సృష్టించిన ఆదిరెడ్డిపై బిక్కవోలు తహసీల్దార్ సత్యకృష్ణ బిక్కవోలు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని ఎస్ఐ రవి చంద్రకుమార్ తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

గోకవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యంపై గోకవరం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. మండలంలోని ఠాకూరుపాలెం గ్రామానికి చెందిన పిల్లి వీరమణి అనే 19సంవత్సరాల యువతి ఈనెల 17న తెల్లవారుజాము నుంచి కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు వెతకడం ప్రారంభించారు. ఆమె ఆచూకీ లభ్యంకాకపోవడంతో వీరమణి తండ్రి అప్పలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 9440904830, 9440904829కు సమాచారం అందించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

యువతి అదృశ్యం

బిక్కవోలు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బిక్కవోలు గ్రామంలోని రాతిచెరువుపేటకు చెందిన కొమ్ము వర్షశ్రీ (18) అనే యువతి కనబడడం లేదంటూ ఆమె తల్లి రాణి బుధవారం బిక్కవోలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మంగళవారం ఉదయం తన పిన్ని ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో తమకు ఫిర్యాదు చేసిందని కేసు నమోదు చేసామని ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ తెలిపారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు

• జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వసుంధర



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ వసుంధర

రాజానగరం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వైద్య ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎన్.వసుంధర స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర(పీహెచ్‌సీ)ని బుధవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె రికార్డుల నిర్వహణ ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. వల్నేరబుల్ పాపులేషన్ లిస్ట్ మెయిన్‌టెన్ చేస్తున్నారా లేదా అనేది తనిఖీ చేశారు. అలాగే స్పుటం ట్రాన్స్‌పర్టేషన్ ప్లానింగ్, కోల్డ్ చైన్ మెయింటె నెన్స్ గురించి ఆరా తీశారు. ఇంటెన్సిఫైడ్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి సచి వాలయం నుంచి ప్రతినెలా 30టీబీ శాంపిల్స్‌ను తీసుకురావా లన్నారు. పీహెచ్‌సీ లోని ఎఫ్ఐసీటీసీ సెంటర్‌ను, ట్రూ నాట్ ల్యాబ్‌ను పరిశీలించి, పనితీరును పర్యవే క్షించారు. అనంతరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో జరుగుతు న్న కోర్ కమిటీ మీటింగ్‌లో పా ల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ సుందరి, డాక్టర్ టి.ఉదయ్ ఏంజెల్, హెల్త్ సూపర్ వైజర్ ఎస్వీవీ రమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు జీవన నైపుణ్యాలు అవసరం

రాజానగరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు జీవన నైపుణ్యాలు ఎంతో అవసరమని అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రసిద్ధ లైఫ్ కోచ్ నంద లంకపల్లి పేర్కొన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ(జీజీయూ)లో కేయాస్ టు క్లారిటీ అనే శీర్షికతో జీవన మార్గదర్శక సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, ఆత్మపరిశీలన, భవిష్యత్ లక్ష్యాల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రధానంగా భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మన నియంత్రణలో ఉన్నఅంశాలను సద్వినియోగం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. అనం తరం ముఖ్యఅతిథి నంద లంకపల్లిని జీజీయూ రిజిస్ట్రార్ ఘనంగా సత్కరించారు. రిజిస్ట్రార్ శర్మ, ప్రొఫెసర్ కె.వల్లీమాధవి పాల్గొన్నారు.

రేషన్ షాపుపై దాడి

• 10 క్వింటాళ్ల బియ్యం సీజ్

గోకవరం, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంపయర్రంపాలెం గ్రామంలో రేషన్ దుకాణంపై డీఎస్‌వో పార్వతి బుధవారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, అరకేజీ పంచదార ప్యాకెట్లు 757 సీజ్ చేశారు. బియ్యం విలువ రూ.46,000లు, పంచదార విలువ రూ.12,868 లు ఉంటుందని డీఎస్‌వో తెలిపారు. దుకాణంపై 6ఏ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈదాడిలో ఎంఎస్‌వో, వీఆర్వో పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి



చంద్రబాబుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో ప్రముఖ దేవస్థానాలకు వేసిన నూతన పాలకమండలి కమిటీ సభ్యులతో సీఎం చంద్రబాబును మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అమరావతి వెళ్లి ఆదిరెడ్డి అప్పారావువీరరాఘవమ్మ దంపతులు స్థానిక సారంగధారేశ్వర దేవస్థానం చైర్మన్ చౌదరి, టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్‌లతో సీఎం చంద్రబాబును కలిసి పలు అంశాలపై మాట్లాడారు.

29న తెలుగు మాటల పండుగ

రాజమహేంద్రవరంఅర్బన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న తెలుగు సారస్వత పరిషత్, కళాగౌతమి సంయుక్త నిర్వహణలో ఈనెల 21వ తేదీ నుంచి వారం రోజులపాటు తెలుగు మాటల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖాధిపతి పీవీబీ సంజీవరావు తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరంలోని నవదుర్గప్రసాద్ నాట్య నృత్య కళానికేతన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి వివరాలు వెల్లడించారు.

నన్నయలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా భవనాలు



వీసీ ప్రసన్నశ్రీకి భవన నిర్మాణ పత్రాలను అందజేస్తున్న అధికారులు

దివాన్‌చెరువు, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, విశ్వవిద్యాలయ పరీక్షా భవనాల పనులు పూర్తయ్యాయని, ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఏపీఈడబ్ల్యు ఐడీసీ అధికారులు నన్నయలో నూతనంగా నిర్మించిన రెండు భవనాలను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆ భవనాలకు సంబంధించిన పత్రాలను వీసీకి అందజేశారు. విశ్వవిద్యాలయం నిధులు నుంచి 20.05 కోట్లతో విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల భవనంను, 8.25కోట్లతో పరీక్షా భవనంను ఏపీఈడబ్ల్యు ఐడీసీ వారు నిర్మించారన్నారు. ఏపీఈడబ్ల్యుఐ డీసీ చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.వి.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చేపట్టిన రెండు భవనాల పనుల నాణ్యతతో పూర్తి చేశామన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో మరిన్ని నిర్మాణాలు చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఎపీఈడ బ్ల్యుఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్, చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.వి.ఎస్.వి.ప్రసాద్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ ఆర్.జయకర్, విశ్వవిద్యాలయ ఇంజనీర్ పి.ప్రేమచంద్, కాంట్రాక్టర్ పి.పి.రాజు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీలు రైతులకు సేవచేసే అదృష్టం

• ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రైతులతో నేరుగా అనుసంధానం ఉన్న వ్యవస్థ సహకార వ్యవస్థ మాత్రమేనని నూతనంగా ఎన్నికైన సొసైటీల త్రిసభ్య కమిటీ ప్రతినిధులకు రైతులకు సేవచేసే అదృష్టం కలిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అనపర్తిలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డీసీవో వెంకటర మణతో కలిసి నియోజకవర్గంలోని సొసైటీలకు నూతనంగా ఎంపికైన 17 సొసైటీల త్రిసభ్య కమిటీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నూతనంగా ఎంపికైన సొసైటీల ప్రతినిధులు సొసైటీలపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు అస్థవ్యస్థంగా మారాయని అన్నారు. డీసీవో వెంకటరమణ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన త్రిసభ్య కమిటీ ప్రతినిధులకు త్వరలో శిక్షణా కార్యక్ర మం నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా కమిటీలు పనిచేయాలని అధికారులు, సిబ్బం ది కమిటీలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొవ్వూరి శ్రీనివాస రెడ్డి, ఆళ్ళ గోవిందు, వెలుగుబంటి సత్తిబాబు, నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లోని 17 సొసైటీల త్రిసభ్యకమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కొంతమూరు ప్రకృతి వనంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, స్థానిక సీతంపేట వాటర్ ట్యాంక్‌లవద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, మంగళవారపు పేటలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్‌లు పూలమాలలతో నివాళులర్పించారు.

రాజానగరం: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూర్యారావుపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వడయార్స్ ఆసుపత్రి ప్రాంగణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ వైఏ వడయార్, నియోజకవర్గ కోఆర్డినే టర్ వై.శ్రీనివాస్ వడయార్, కోరుకొండ మండలాధ్యక్షుడు డి.సత్యప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాకా సురేష్, గ్రామకమిటీ అధ్యక్షుడు పల్లేటి కృపానందం, బి.వీరభద్రం, సూరిబాబు పాల్గొన్నారు.

'మాధవ్ పర్యటనను విజయవంతం చేయండి'

రంగంపేట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు పీవీఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని రంగంపేట మండల బీజేపీ ఇన్‌చార్జ్ అనురాధ కోరారు. బుధవారం రంగంపేట గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు మైలవరపు సాయిరామ్ అధ్యక్షతన మండ ల నాయకులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సెప్టెంబరు ఒకటిన రాజమహేంద్రవరంలో జరుగు సారధ్యం కార్యక్రమానికి విచ్చేస్తున్నారని ఆమె తెలిపారు. మండల నా యకులు,కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అనురాధ కోరారు.

ఏడీబీ రోడ్డును ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ

రంగంపేట, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బుధవారం రంగంపేట మండలం కోటపాడు గ్రామంలో ఏడీబీ రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి వీల్స్ కలిగిన దమ్ము ట్రాక్టర్‌ను ఏడీబీ రోడ్డుపై నడుపుతుండగా ఆ ట్రాక్టర్‌ను సీజ్‌చేసి ఫైన్ విధించామని ఎస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. శివప్రసాద్ మాట్లాడుతూ దమ్ము చక్రాలతో రోడ్లను ధ్వంసం చేస్తే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

• ఏపీఈపీడీసీఎల్ ఈఈ శామ్యూల్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంరూరల్ మండలం బొమ్మూరు 220/132/33 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్స్‌టెన్స్ పనులు నిమిత్తం ఈనెల 22న పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 33/11కేవీ కాటన్ సబ్‌స్టేషన్, 33/11కేవి ధవళేశ్వరం, 33/11కేవీ టిడ్కో సబ్‌స్టేషన్, 33/11కేవీ బాలాజీపేట సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులవలన రాజవోలు, ధవళేశ్వరం, హుకుంపేట, బాలాజీపేట, నామవరం, శాటిలైట్ సిటీ, మోరంపూడి, వీఎల్‌పురం, వెంకటేశ్వరనగర్, ఏవీ అప్పారావు, తిలక్‌రోడ్డు, రైల్వేస్టేషన్, ఐఎల్‌టీడీ, గణేష్‌నగర్, ఎర్రకొండ, ధవళేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీ, వేమగిరి, హార్లిక్స్ ఫ్యాక్టరీ, బొమ్మూరు, జేఎన్‌రోడ్డు, రెహ్మత్‌నగర్, వాంబేకాలనీ, ఎస్‌వీజీ మార్కెట్, సంపతనగరం, శ్రీకృష్ణపట్నం, పోలీస్ క్వార్టర్స్ ఓఎన్‌జీసీ, గెయిల్ కార్యాలయాలు, లాలాచెరువు, గోరక్షణ పేట, తాడితోట క్లాత్ మార్కెట్, రామకృష్ణథియేటర్, స్టేడియం రోడ్డు, సాయికృష్ణ థియేటర్, కలెక్టరేట్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.


రాజమహేంద్రవరంలో

మార్వాడీలు అంతర్భాగమే : ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో మార్వాడీలు అంతర్భాగమేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. మార్వాడి గోబ్యాక్ నినాదంపై స్పం దించారు. రాజమహేంద్రవరం అభివృద్ధి చెందిందన్నా, సేవా కార్యక్రమాలు ఇతోధికంగా జరుగుతున్నాయన్నా అందులో తప్పనిసరిగా రాజస్థానీ మార్వాడీలు, జైన్స్ పాత్ర ఉందన్నారు. అటువంటి వారి మనోభావాలు దెబ్బతీసేలా ఎవరూ మాట్లాడం సరైన విధానంకాదని చెప్పారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు వై.శ్రీను, మజ్జి రాంబాబు, పి.నాగేంద్ర, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, అనూప్ జైన్, విక్రమ్ జైన్, మదన్ సింగ్ పురోహిత్, భేరులాల్ జైన్, హీరా చంద్ జైన్, మార్వాడీలు పాల్గొన్నారు.

మార్వాడీలు మేము అన్నదమ్ముల్లా ఉన్నాం

రాజమహేంద్రవరంలో మార్వాడీలు మేము అన్నదమ్ములా కలిసి ఉటామని చాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్వాడీ గోబ్యాక్ నినాదాన్ని తప్పుపడుతున్నామన్నారు. తన ఉద్దేశాన్ని కొందరు మర్వాడీలు తప్పుగా అర్థం చేసుకున్నారని వారి మనోభావాలు కించపరచడం తన అభిప్రాయం కాదన్నారు.





బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

యువతకు ఉద్యోగం లేదా ఉపాధి కల్పించడమే లక్ష్యం

- మంత్రులు నిమ్మల, కందుల
- రాజమహేంద్రవరంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం


రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు నిమ్మల, కందుల, ఎమ్మెల్యేలు గోరంట్ల, ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ సోము, నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ శేషారావు తదితరులు

రాజమహేంద్రవరం రూరల్ 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో యువతకు ఉద్యోగం లేదా ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక సాంస్కృతికశాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ కళాశాలలో నిర్మించిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాన్ని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, రూరల్, అర్బన్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ స్పోక్ కేంద్రాలు సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రికలని అన్నారు. ఈ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందిస్తామని, గోదావరి జిల్లాలు వ్యవసాయంతోపాటు పారిశ్రామిక రంగంలో కూడా ముందంజలో నిలుస్తాయన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ రాబోయే తరానికి దిక్సూచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న చంద్రబాబు సంకల్పం దీంతోనే ప్రారంభమైందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ప్రతి ఆవిష్కరణాత్మక కార్యక్రమానికి ప్రధాని మోదీ పూర్తి సహకారముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేసీ చిన్న రాముడు, గ్రీన్ కోర్ చైర్మన్ జి.రాంబాబు, నన్నయ్య వీసీ వి.ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు, ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ శేషారెడ్డి, పలు విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


రామేశంమెట్ట చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ ప్రతిపాదిత ప్రాంతం

జిందాల్‌కు జై

ఉమ్మడి జిల్లాలో రోజువారీ ఉత్పత్తయ్యే చెత్త నుంచి విద్యుత్ తయారుచేసేందుకు శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఎక్కడికక్కడ కొండల్లా పేరుకుపోతూ ప్రజారోగ్యానికి చేటు చేస్తున్న చెత్త ఇకపై కనిపించకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీన్నంతా ఒకేచోటకు చేర్చి దాని నుంచి విద్యుత్ తయారుచేయడానికి ఎట్టకేలకు టెండర్లు ఖరారు చేసింది. పోటీలో ప్రముఖ జిందాల్ సంస్థ ప్రాజెక్టు దక్కించుకుంది. పెద్దాపురం మండలం రామేశంమెట్టలో 35 ఎకరాల్లో దీన్ని ఏర్పాటుచేయడానికి కంపెనీ తాజాగా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో మొత్తం రూ.1270 కోట్ల పెట్టుబడిని జిందాల్ సంస్థ పెట్టబోతోంది. తొలి దశలో రూ.370 కోట్లతో చెత్త నుంచి రోజుకు 12 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. వాస్తవానికి ఈ ప్రాజెక్టును అనపర్తి నియోజకవర్గం బలభద్రపురంలో ఏర్పాటు చేయాలని భావించినా కుదరలేదు. చివరకు రామేశంమెట్ట ఖరారైంది

- జిందాల్ చేతికి రూ.370 కోట్ల చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్
- టెండర్లలో వర్క్ ఆర్డరు దక్కించుకున్న కంపెనీ
- రెండు దశల్లో మొత్తం రూ.1270 కోట్ల పెట్టుబడికి నిర్ణయం
- ఎట్టకేలకు పెద్దాపురం రామేశంమెట్ట అనుకూలంగా ఉండడంతో ఖరారు
- అంతకుముందు కాకినాడ,పిఠాపురంతోపాటు ఏడుచోట్ల స్థలాల పరిశీలన
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో చెత్తంతా ఒకేచోటకు తరలించి 12 మెగావాట్ల విద్యుత్ తయారీ

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలు కలిపి 11 వరకు ఉన్నాయి. వీటి పరిధిలో రోజూ భారీగా చెత్త పోగవుతోంది. నిత్యం ఈ చెత్తంతా మున్సిపల్ సిబ్బంది నగరాలు, పట్టణాలకు దూరంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. ఇందుకోసం వందలకొద్దీ వాహనాలు, ఉద్యోగులు అవసరమవుతున్నారు. ఇలా ఏళ్ల తరబడి పోగవుతున్న చెత్తతో ఆయా ప్రాంతాల డంపింగ్ యార్డులు కొండలను తలపిస్తున్నాయి. వీటికి నిప్పంటిస్తుండడంతో తీవ్ర వాయుకాలుష్యం వెలువడుతోంది. అటు తీవ్రమైన దుర్వాసనతో జనం ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు సైతం తలెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వీటన్నింటికి విరుగుడుగా ఈ చెత్తనంతటిని మండించి విద్యుదుత్పత్తి చేపట్టేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అందులో భాగంగా చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్రాజెక్టును రూ.370 కోట్లతో పట్టాలెక్కించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 11 మున్సిపాల్టీలతోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మరో 11 కార్పొరేషన్లు, మున్సిపాల్టీలను కలిపి కాకినాడ-రాజమహేంద్రవరం క్లస్టర్‌గా ప్రభుత్వం ప్రతిపాదించింది. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమతో కలిపి రోజుకు 950 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్టు లెక్కలు కట్టింది. ఇందులో అత్యధికంగా ఉమ్మడి తూర్పు పరిధిలోని కాకినాడ కార్పొరేషన్‌లో రోజుకు 144 టన్నులు, రాజమహేంద్రవరం కార్పొరేషన్ 160, పిఠాపురం 26, పెద్దాపురం 25, సామర్లకోట 23, రామచంద్రపురం 23, మండపేట 26, ముమ్మిడివరం 11, అమలాపురం మున్సిపాల్టీ పరిధిలో 30 టన్నుల చొప్పున చెత్త రోజువారీ వస్తోంది. ఈ చెత్తంతటిని ఒకచోటకు చేర్చి దీనితో విద్యుదుత్పత్తి చేయడానికి అధికారులు అంచనా వేయగా, రోజుకు 12మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని తేల్చారు. 12మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు రూ.370 కోట్ల వరకు ఖర్చవుతుండగా, ఒక్క పైసా కూడా ప్రభుత్వం పెట్టుబడి పెట్టకుండా ప్రైవేటు కంపెనీయే భరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీయే ఈ మొత్తం భరించేలా టెండర్లు పిలిచింది. ఎంపికైన సంస్థ ఈ మొత్తం భరిస్తే ప్రభుత్వం తరపున చెత్త ఇవ్వడం, ఉత్పత్తయిన విద్యుత్‌ను 25ఏళ్లపాటు సదరు కంపెనీయే సొంతంగా విక్రయించుకునే వెసులుబాటు కల్పించింది. ఒకరకంగా చెప్పాలంటే ప్రభుత్వానికి ఏమాత్రం భారం లేకుండా రెండు కార్పొరేషన్లు, తొమ్మిది మున్సిపాల్టీల్లో చెత్తంతా బయటకు వెళ్లిపోనుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్టుకు పిలిచిన టెండర్లలో పలు కంపెనీలు పోటీపడగా, ప్రముఖ జిందాల్ కంపెనీ వర్కు ఆర్డరు సొంతం చేసుకుంది. దీంతో ప్రభుత్వం ఈ సంస్థతో ఇటీవల ఒప్పందం ఖరారు చేసుకుంది. ప్రాజెక్టుకు కేంద్రం నుంచి పర్యావరణ అనుమతులు కావలసి ఉండడంతో దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే జిందాల్ గుంటూరులో చెత్త నుంచి విద్యుత్ తయారుచేస్తోంది.

అన్నీ చూసి.. రామేశంమెట్ట ఓకే చేసి..

ఈ ప్రాజెక్టుకు అనువైన ప్రదేశం కోసం పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు తొలుత అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులో 12, బలభద్రపురంలో 20ఎకరాలు ఎంపిక చేశారు. 12 ఎకరాల్లో విద్యుత్‌ప్లాంట్, 20ఎకరాల్లో తెచ్చిన చెత్త, ఫ్లైయాష్ పోగుచేసేలా ప్రతిపాదించారు. తద్వారా చెత్త నుంచి తయారయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించేలా విద్యుత్ లైన్ ఉండడంతో ప్రాజెక్టు ఖరారు చేశారు. తీరా దీనిపై స్థానిక ప్రజలు, అటు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. దీంతో ప్రత్యామ్నాయంగా కాకినాడ జిల్లాలో కాకినాడ సిటీ, పిఠాపురం చెందుర్తితోపాటు మరో ఏడుచోట్ల అధికారులు పరిశీలించారు. పెద్దాపురం రామేశంమెట్ట అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రాంతం జనావాసాలకు దూరంగా ఉండడం, పైగా ఈ ప్రాంతం ఏడీబీ రహదారిని అనుకుని ఉండడంతో చెత్త వాహనాల రాకపోకలకు అనువుగా ఉంటుందని నిర్ణయానికి వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే రాజప్ప సైతం ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు సుముఖంగా ఉండడంతో ఎట్టకేలకు రామేశంమెట్టను ఖరారు చేశారు. జిందాల్ సంస్థ సైతం ఇక్కడ ప్రాజెక్టుకు అనుకూలత ఉండడంతో 35 ఎకరాలు కోరింది. దీంతో కొన్ని రోజుల కింద ఆ కంపెనీకి 16 ఎకరాల ప్రభుత్వ భూములు అప్పగించారు. మరో 19 ఎకరాలు చెత్తనిల్వ, ఫ్లైయాష్ నిల్వకు అవసరం ఉండడంతో సమీపంలో ఉన్న డీపట్టా భూములు గుర్తించారు. రైతులకు ఎకరాకు రూ.19 లక్షల వరకు ఇచ్చేలా చర్చలు జరుపుతున్నారు. తొలివిడత ప్రాజెక్టు పూర్తయ్యాక మలివిడత ఈ ప్రాజెక్టుపై జిందాల్ మరో రూ.900 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆవిష్కాంధ్ర సాధనలో ఇన్నోవేషన్ హబ్ ఓ మైలురాయి

హబ్ ప్రారంభ సభలో మంత్రి నిమ్మల

6



జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

‘ఫీవర్.. ఫియర్’ వార్తకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ స్పందన

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వెల్లడించారు. సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన ‘ఫీవర్... ఫియర్’ వార్తకు ఆయన స్పందించి వివరణ ఇచ్చారు. గ్రామ/వార్డు స్థాయిల్లో ఫీవర్ సర్వే బృందాలను పంపి, కేసులు గుర్తించి వెంటనే చికిత్స అందిస్తున్నామని, రాపిడ్ రెస్పాన్స్ టీంలు సున్నిత ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, తాగునీటి భద్రత, దోమల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఫాగింగ్, యాంటీ లార్వా పనులు, తాగునీటి క్లోరినేషన్ స్థానిక సంస్థల సహకారంతో కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే, జ్వరానికి ఉపయోగించే మందులు, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్స్, అత్యవసర ఔషధాలు అన్ని ఆస్పత్రులకు పంపిణీ చేయడం జరిగిందని, మెడికల్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు విధుల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు సాధారణంగా వస్తుంటాయని, జిల్లావ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు, సీహెచ్‌సీలతోపాటు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తగిన ఏర్పాట్లు చేసి రోగులకు అవసరమైన చికిత్స, మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమయ్యే రోగులను రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతోందని, ఇక్కడ ప్రత్యక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీలకు నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు మరిగించి చల్లార్చిన నీటిని తాగాలని, దోమ తెరలు వాడాలని ఆయన పేర్కొన్నారు.

తాత్కాలిక ధ్రువపత్రం ఉన్నా పర్వాలేదు : కలెక్టర్

రాజమహేంద్రవరం, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మానసిక వైకల్యం (ఎంఆర్), మానసిక అనారోగ్యం(ఎంఐ) కేటగిరీల కింద తాత్కాలిక వైద్య ధ్రువపత్రం ఉన్నా ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛను నిలుపుదల కాదని, ఎలాంటి నోటీసులు ఇవ్వబోమని కలెక్టర్ ప్రశాంతి స్పష్టంచేశారు. ఈమేరకు సంబంధిత అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ రెండు కేటగిరీల కింద 4328 మంది పింఛన్లు పొందుతున్నారన్నారు. ఇప్పటివరకూ 1402 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారని, వీరిలో 422 మందికి నోటీసులు జారీ చేశామన్నారు. ఎంఆర్ కేటగిరీలో 18ఏళ్లలోపు వయసు కలిగిన 256మందికి తాత్కాలిక వైద్య ధ్రువపత్రం జారీచేశామన్నారు. ఎంఐ కేటగిరీలో మొత్తం 1157 మందిలో 429 మందికి పరీక్షలు జరిగి పింఛను నిలిపివేసిన 206 మందిలో 204 మంది 18ఏళ్లలోపు వాళ్లేనని చెప్పారు. వాళ్లకు కూడా తాత్కాలిక ధ్రువపత్రాలు ఇచ్చారన్నారు. అందువల్ల పింఛన్లు నిలుపుదల కావన్నారు. మిగిలిన కేటగిరీల్లోని నోటీసులు అందుకున్న వారు కూడా ఎలాంటి ఆందోళనకూ గురికావాల్సిన అవసరం లేదన్నారు. అవయవ సంబంధిత, వినికిడి, కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులు తమ పరిధిలోని మునిసిపల్ కమిషనర్ లేదా మండల ప్రజా అభివృద్ధి అధికారికి ఆగస్టు 25లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీ సూర్యప్రభ, డీఆర్డీఏ పీడీ ఎన్‌వీవీఎస్ మూర్తి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మ, డాక్టర్ ఎల్.సాయిబాలాజీ పాల్గొన్నారు.



హత్యకు గురైన ఏకుల బాబూరావు, శారద (ఫైల్‌ఫోటో)

దంపతుల దారుణ హత్య

హంతకుడు అల్లుడే

- కత్తితో నరికేసిన వైనం
- తప్పించుకున్న కుమార్తె
- తూర్పుగోదావరి జిల్లా ఘంటావారి గూడెంలో ఘటన

8


రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతి

8

ఉధృతంగా గోదావరి

మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా ధవళేశ్వరం బ్యారేజీ

ఘంటావారిగూడెంలో

అశ్లీల నృత్యాలు, మద్యం పార్టీ

- పోలీసుల దాడి
- 25 మంది పురుషులు, ముగ్గురు యువతుల అరెస్టు

చిట్టీల పేరుతో రూ. 3 కోట్లకు టోకరా

తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్టలో లబోదిబోమంటున్న బాధితులు

8


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

నేడు ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ -2025

బెస్ట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ముగ్గురికి నగదు బహుమతులు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం హోటల్ మంజీరాలో గురువారం రాజమండ్రి ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్ 2025ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. బుధవారం స్థానిక తిలక్‌రోడ్డులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌లో 130 మంది నమోదు చేసుకున్నారని చెప్పారు. ఇందులో స్క్రీనింగ్ చేసి 15 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ 15 మంది గురువారం మధ్యాహ్నం మంజీరాలో ప్రజెంటేషన్ ఇస్తారని, వారిలో ప్రతిభ కనబరిచిన వారిలో మొదటి బహుమతిగా రూ.లక్షా 25వేలు, రెండో బహుమతిగా లక్ష రూపాయలు, మూడో బహుమతిగా రూ.75 వేల నగదు బహుమతులను భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇస్తున్నామన్నారు. ఈ ముగ్గురితోపాటు బాగా ప్రజెంటేషన్ ఇచ్చిన మరో ముగ్గురిని ఎంపికచేసి మొత్తం ఆరుగురిని బొమ్మూరులోని రతన్‌టాటా హబ్‌కి అప్పగిస్తామని చెప్పారు. ఇలాంటి ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి అవసరమైన సహకారం అందించడమే రతన్‌టాటా ఇంక్యుబేషన్ సెంటర్ అవశ్యకత అని అన్నారు. మొత్తం మీద 400 మంది హాజరవుతారని, వారందరినీ రతన్ టాటా హబ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా స్థిరపడేందుకు మార్గం సుగమం చేస్తారని చెప్పారు. రిజిస్ట్రేషన్లు అయిపోయినప్పటికీ ఇంకా ఎవరైనా ఆసక్తి ఉన్న వారు ఉంటే ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా నమోదు చేసుకోవచ్చని, సమ్మిట్‌లో పాల్గొనవచ్చని ఆదిరెడ్డి వాసు చెప్పారు.

ఓట్లు చోరీ చేస్తే ప్రజాస్వామ్యం నిలబడదు : హర్షకుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): ఓట్లు చోరీకి గురైతే ప్రజాస్వామ్యం నిలబడదని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. కొంతమూరు ప్రకృతి వేదికలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత రాహుల్‌గాంధీ పోరాడుతున్నారని, ఆయన పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. బీహార్‌లో 7.90 కోట్ల ఓటర్లుంటే 65 లక్షల ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. ఇందులో దళితులు, పేదవర్గాలు, మైనార్టీల ఓట్లే ఉన్నాయన్నారు. రాహుల్‌గాంధీ పోరాటంతో సుప్రీంకోర్టు స్పందించడంతో 56 గంటల్లోనే 65 లక్షల ఓట్లు తిరిగి చేర్చారన్నారు. మన రాష్ట్రంలో 12.50 శాతం ఓట్లు తేడా వచ్చినప్పటికీ దానిపై మాట్లాడడంగాని, పోరాటం చేసే దమ్ము జగన్‌కు లేదన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి జగన్ మద్దతు ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను తన చెప్పుచేతల్లో పెట్టుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి విజయకుమార్, కాటం రవికాంత్, కొవ్వూరి శ్రీనివాస్, యర్రా రామకృష్ణ పాల్గొన్నారు.


రాజమండ్రి సెంట్రల్ జైలులో మాక్ డ్రిల్ నిర్వహించిన ఆక్టోపస్ బృందం

సెంట్రల్ జైలులో ‘ఆక్టోపస్’ మాక్ డ్రిల్

రాజమహేంద్రవరం, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సోమవారం అర్ధరాత్రి వేళ రెవెన్యూ, ఫైర్, మెడికల్, ఎలక్ట్రికల్, లోకల్ పోలీస్, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీస్ సహకారంతో ఆపరేషన్ సురక్ష పేరుతో ‘ఆక్టోపస్’ టీం మాక్‌డ్రిల్ నిర్వహించిందని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ తెలిపారు. జైలులో అత్యవసర పరిస్థితులు ఎదురై, ఊహించని, ఉగ్రవాద, ప్రమాదకర ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం, రక్షణ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి ప్రతిస్పందించడమే ముఖ్య ఉద్దేశంగా మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు బి.కృష్ణ, కె.శంకరయ్య, ఇన్‌స్పెక్టర్ బి.మురళి పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'రతన్‌టాటా' హబ్ దోహదం

కొవ్వూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుందని ఏబీఎన్, పీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.రామ్మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం, సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని విద్యార్థులు, అధ్యాపకులు వీక్షించేలా కళాశాలలో ఆన్లైన్ స్క్రీన్ ప్రొజెక్టర్‌ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. రాజమహేంద్రవరంలో ఏర్పాటుచేసిన ఈ హబ్‌కు ఇండస్ట్రియల్ పార్టర్నర్‌లుగా కొవ్వూరు అవంతి ఫీడ్స్, గ్రీన్‌కో, ఓఎన్‌జీసీ, గైల్ వంటి సంస్థలు, విద్యాసంస్థలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఏబీఎన్ కళాశాల విద్యార్థులు

'గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి'



సత్తిబాబు అభినందిస్తున్న జనసేన పార్టీ నేత సువర్ణరాజు

దేవరపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి సువర్ణరాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో గ్రామ జనసేన పార్టీ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షుడిగా కంబాల సత్తిబాబు, గౌరవ అధ్యక్షుడిగా పసుపులేటి శివనాగ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కొడమంచిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా సూరిశెట్టి బాలు, జాజిమొగ్గల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా అడబాల మణికంఠ, తంగెళ్ల గంగాధర్, కోశాధికారి ఆకుల వీర్రాజు, రైతు విభాగంలో దుగ్గిన గంగాధర్, పీ.దుర్గాప్రసాద్, కార్మికవిభాగంలో సుబ్రహ్మణ్యం, నాగరాజు, సోషల్ మీడియాకు మండల సుందర్ సింగ్, మాటూరి నాని, ప్రోగ్రాం కమిటీకి గంటా సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సువర్ణరాజు అభినందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చప్పటి శివనాగప్రసాద్, గంగాడ నాని, అనిశెట్టి గంగరాజు, మాధవరపు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

దేవరపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య ఉపశాఖాధికారి సంధ్య పేర్కొన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సంధ్య మాట్లాడుతూ దోమతెరలు వాడటం, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారీ చేసుకోవాలన్నారు. సీహెచ్‌వో ఏ.శ్రీకృష్ణుడు, హెల్త్‌సూపర్‌వైజర్ అశోక్ వర్దన్, పంచాయతీ కార్యదర్శి నజారుద్దీన్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యాధులపై అప్రమత్తత అవసరమని, గంబూషియాఫిష్‌ల వల్ల దోమల వ్యాప్తి నివారణ తగ్గుతుందని ఎంపీపీ కేవీకే దుర్గారావు తెలిపారు. బుధవారం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా దేవరపల్లి, లక్ష్మీపురం, పల్లంట్ల, త్యాజంపూడిలో గంబూషియాఫిష్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంజీవ్ కుమార్, సీహెచ్‌వో కే.సత్యవతి, ఎంపీడీవో రాజారావు, వైద్యసిబ్బంది విజయ లక్ష్మి, ఎన్‌వీ ప్రసాద్, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.



గౌరీపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెరవలి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ముక్కామల 11/33 కేవీ విద్యుత్‌ఫీడర్‌లో ఆర్‌డీఎస్‌ఎస్ పనుల నిమిత్తం గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు నిడదవోలు ఈఈ నారాయణ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెరవలి సబ్‌స్టేషన్ పరిధిలోని ముక్కామల పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు.

పేదల ఆరోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే

కొవ్వూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం తాళ్లపూడి మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీచేశారు. ఇందులో తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట, గజ్జరం, వేగేశ్వరపురం, మలకపల్లి, రాపూరుపాడు, పోచవరం గ్రామాలకు చెందిన 11 మందికి రూ. 4,32,974 విలువైన చెక్కులు విడుదలయ్యాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ మాట నిలబెట్టుకుంటోందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, దుర్గారావు, తాళ్లపూడి మండల నాయకులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

రాజీవ్ గాంధీకి ఘన నివాళి



నిడదవోలులో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

నిడదవోలు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : దేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాల నడుమ నిలిపిన వ్యక్తి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలే మనం ప్రస్తుతం అమలు చేస్తున్నారు. షేక్ చిన్న జిలానీ, షేక్ నాగూర్, కాకి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

పైడిమెట్ట ఎత్తిపోతల పథకం పరిశీలన

తాళ్లపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పైడిమెట్ట ఎత్తిపోతల పథకం పరిస్థితి దినదిన గండంగా మారుతోందని ఆ పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. బుధవారం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల రైతులు సాగునీరందక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఏపీఎస్ ఐడీసీ ద్వారా 5000 వేల ఎకరాల సాగునీరు కోసం దాదాపు రెండు దశాబ్దాల నాడు నిర్మించిన ఈ పథకం పని తీరు రోజురోజుకీ పడిపోతోందన్నారు. ఎత్తిపోతల పథకం ఉపాధ్యక్షుడు గన్నిన సత్తిబాబు మాట్లాడుతూ అధ్యక్షుడు బాధ్యతలు తీసుకోగానే పంపులు మొరాయించడంతో ఏడు లక్షల రూపాయలతో రిపేరు చేయించారన్నారు.

చిట్టీల పేరుతో రూ. మూడు కోట్లకు టోకరా

● లబోదిబోమంటున్న బాధితులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

తాళ్లపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తిరుగుడుమెట్టలో చిట్టీలు వేస్తూ దాదాపు రూ. మూడు కోట్ల వరకూ టోకరా వేసి భార్యతో సహా ఓ వ్యక్తి ఉడాయించినట్టు బుధవారం తెలిసింది. దీంతో గ్రామంలో చిట్టీలు కట్టిన వారు లబోదిబోమంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పిన వివరాలివి.. గ్రామానికి చెందిన బెల్లంకొండ సత్యనారాయణ కిరాణా వ్యాపారం చేస్తూ చిట్టీలు వేస్తుంటాడని పేర్కొన్నారు. గ్రామంలో ఒకరికి తెలియకుండా ఒకరు అధిక వడ్డీలకు ఆశపడి అప్పులిచ్చారని, ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా చిట్టీలు పాడుకున్న వారికి కూడా సత్యనారాయణ డబ్బులు ఇవ్వకుండా వాయిదాలు వేస్తున్నాడని తెలి పారు. అంతేకాకుండా గత మూడు రోజు లుగా ఇంటికి తాళం వేసి ఉన్నట్టు చెప్పారు. సత్యనారాయణకు ఇద్దరు కుమారులు ఉన్నాడు. ఇందులో ఒక కుమారుడు లండన్, మరొక కుమారుడు హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేస్తున్నారు. దీనిపై ఎస్ఐ రామ కృష్ణను వివరణ కోరగా, ఇంతవరకూ ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘంటావారిగూడెంలో

అశ్లీల నృత్యాలు, మద్యం పార్టీ

● పోలీసుల దాడి ● 25 మంది పురుషులు, ముగ్గురు యువతుల అరెస్టు



నల్లజర్ల పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, పక్కన పోలీస్ అధికారులు

నల్లజర్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలం ఘంటవారి గూడెం శివారు గుణ్ణం సురేష్ కొబ్బరితోటలో మంగళవారం రాత్రి 25 మంది పురుషులు, ముగ్గురు యువతులతో కలసి అశ్లీల నృత్యం చేస్తుండగా నల్లజర్ల సీఐ బాలశౌరి తన బృందంతో దాడి చేసి వారిని అరెస్టు చేసినట్టు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. బుధవారం నల్లజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గుణ్ణం సురేష్, వెజ్జు వెంకట దుర్గాసుబ్బారావు, ఆగసిస్త నాగ వెంకట దుర్గాప్రసాద్, కిలపర్తి దుర్గాశ్రీనివాస్ మరో 21 మంది, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువతులతో కలిపి గుణ్ణం సురేష్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరితోటలో పార్టీ ఏర్పాటు చేశారు. ఆ తోటలో 'యు' ఆకారంలో టేబుల్స్ వేసుకుని పురుషులు మద్యం సేవిస్తుండగా, యువతులు ఆ ఖాళీ ప్రదేశంలో అశ్లీల నృత్యాలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి నాలుగు మద్యం బాటిళ్లు, రూ.10 వేల నగదు, ఆరు కార్లను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. గతేడాది ఆగస్టు 16న కూడా వీరు ఇదేవిధంగా యువతులను తీసుకుని వచ్చి డ్యాన్స్ చేస్తుండగా వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

వీరిలో వెజ్జు వెంకట దుర్గా సుబ్బారావుపై ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉందని, వీరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు చెప్పారు.

ద్రవ నానో యూరియాను వాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో

దేవరపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వరి పంటకు యూరియాకు ప్రత్యామ్నాయంగా ద్రవ నానో యూరియాను వాడాలని మండల వ్యవసాయాధికారి కే.కమలరాజు రైతులకు సూచించారు. లక్ష్మీపురం, పల్లంట్లలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులు వరి పంటకు మోతాదుమించి యూరియా వాడరాదని పేర్కొన్నారు. ఏఈవో సంజన, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న స్వామి ఆలయంలో హోమాలు



హోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాకుళపు కాశీవిశ్వనాథ్ దంపతులు

దేవరపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): యర్నగూడెంలోని అలివేలు మంగ పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం విఖానస మహర్షి జయంతి, వివిధ హోమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాకుళపు కాశీవిశ్వనాథ్, రోహిణి దంపతులు ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైఖానస ఆచార్య అర్చక పురుషులచే విశ్వక్సేనారాధన, పంచామృతాభిషేకం, వివిధద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. దీనిలో భాగంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

99 శాతం పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ఉండ్రాజవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా 99 శాతం పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయడం జరిగిందని పీహెచ్‌సీ డాక్టర్ దుర్గామహేశ్వరరావు తెలిపారు. మండలంలో 5,596 మందికి వేయాల్సి ఉండగా 5, 560 మందికి వేశామని వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

కొవ్వూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు, వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొవ్వూరు ఆర్డీవో రాణీసుస్మిత హెచ్చరించారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోదావరి వరదను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గోదావరి పరీవాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు వరద పొటెత్తుతోందన్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో దిగువన వరద పెరుగుతుందన్నారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గ్రామస్థాయి, మండల స్థాయిలో రెవెన్యూ బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ఈమెతోపాటు తహసీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జీ.సందీప్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గోష్పాదక్షేత్రం వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీవో

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నిడదవోలు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బి.గణ రామసాయి, బి.పూర్ణసాయి రాజమండ్రిలో నిర్వహించిన హెచ్‌ఐవీ ఎయిడ్స్ క్విజ్ పోటీలలో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఈ నెల 26వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారిని కళాశాల ప్రిన్సిపాల్ బి.మేరీసుజాత, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.ఏసురత్నం అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మేరీ సుజాత


దంపతుల దారుణ హత్య

● హంతకుడు అల్లుడే ● ఘంటావారిగూడెంలో ఘటన

నల్లజర్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలం ఘంటావారి గూడెంలో బుధవారం అత్త మామలను అత్యంత కర్కశంగా అల్లుడు కత్తితో నరికి చంపిన వైనమిది. గ్రామానికి చెందిన ఏకుల బాబూరావు (55), శారద(50) దంపతు లకు నాగేశ్వరి, అప్పారావు సంతానం. నాగేశ్వరికి ఏలూరు జిల్లా దెందులూరు మండలం గంగన్న గూడెంకి చెందిన మారిది కోటేశ్వర రావుతో 15 ఏళ్ల కిందట వివాహ మైంది. వీరికి లోకేష్, గిరీష్ ఇద్దరు కుమారులు. నాగేశ్వరికి భర్తతో ఏడాది కిందట విభేదాలు రావడంతో అత్తంటి నుంచి పుట్టింటికి ఇద్దరు కుమారులతో వచ్చి తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. గత నెల భర్త కోటేశ్వరరావు వచ్చి అందరినీ చంపేస్తానని బెదిరించడంతో ఇరుగుపొరుగు వారిని పిలవ డంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు. బుధవా రం మధ్యాహ్నం 12 గంటలకు బైక్‌పై వచ్చి తన వెంట తెచ్చుకున్న కత్తితో బయట ఉన్న అత్త శారదను అత్యంత పాశవికంగా పీక కోశాడు. తన కళ్ల ఎదుటే ఈ దారుణం చూసిన భర్త బాబూరావు తప్పించుకునేందుకు లోపలికి వెళుతుండగా, ఇంటి ఆవరణలో కత్తితో ఆయన పీక కోశాడు. ఇద్దరు రక్తపుమడుగులో కొట్టుకుని అక్కడికక్కడే మృతిచెందారు. భార్యను చం పేందుకు ప్రయత్నించగా తలుపులు వేసుకుని కేకలు వేయడంతో కోటేశ్వరరావు అక్కడ నుంచి పారిపోయాడు. సంఘటన జరిగిన వెంటనే కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, సీఐ బాలశౌరి, దేవరపల్లి సీఐ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ వృద్ధ దంపతులు ఘంటవారిగూడెం సెంటర్‌లో హోటల్ నడుపుకుంటూ జీవిస్తున్నారు. ఈ దారుణ ఘటనతో గ్రామస్థులు భయాందోళన చెందారు. హత్య చేసిన నిందితుడు కోటేశ్వరరావును 24 గంటలలోపు పట్టుకుని కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్



రోదిస్తున్న కుమార్తె నాగేశ్వరి




హత్యకు గురైన ఏకుల బాబూరావు, శారద (ఫైల్‌ఫొటో)



హత్య చేసిన కోటేశ్వరరావు (ఫైల్)

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



గోష్పాదక్షేత్రం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద

కొవ్వూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గోదావరి ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు అధికంగా వచ్చి నదిలో చేరడంతో గోదావరి సుడులు తిరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువనా భద్రాచలం వద్ద ప్రమాద హెచ్చరికలు దాటి, దిగువన దవళేశ్వరం బ్యారేజ్‌ల మెదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరుగుతుంది. గత 10 రోజులుగా గోదావరి వరద తగ్గుతూ, పెరుగుతూ నిండుగ ప్రవహిస్తుంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో గత నాలుగు రోజులుగా ప్రధాన స్నానఘట్టాలు ఇంకా నీట మునిగే ఉన్నాయి. క్షేత్రంలోని స్నానఘట్టాలలో ఉన్న శివలింగాలను ముంచెత్తింది. వరద ప్రవహం ఉధృతంగా ఉన్నందున గోదావరినదిలో స్నానాలు, చేపల వేటలకు ఎవ్వరూ దిగవద్దని రెవిన్యూ అదికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. నిండుగా ఉరకలు పెడుతున్న వరద గోదావరిని చూడడానికి పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన అధికసంఖ్యలో గోష్పాదక్షేత్రానికి చేరుకుంటున్నారు. గోదావరి నదికి వరద పొటెత్తిందని, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరూనద్యిలతో దిగవద్దని రెవిన్యూ, పోలీసు అధికారులు హెచ్చరికలు చేస్తున్నాప్పటికీ కొంతమంది నదిలో ప్రమాదకర పరిస్థితులలో సైతం స్నానాలు ఆచరిస్తున్నారు.

పాడైన బోరుకు మరమ్మతులు



మరమ్మతులను పరిశీలిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

తాళ్లపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వేగేశ్వరపురంలోని అరుంధతీ పేటలో మంగళవారం వాటర్ ట్యాంకు బోరు పాడైపోయింది. ఈ విషయం తెలిసిన సర్పంచ్ కే. పరశు రామారావు వెంటనే స్పందించి ఆ ఏరియాలోని ప్రజలకు నీటికి ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం మరమ్మతు పనులు చేయించారు. ఈ మేరకు గ్రామస్థులు సర్పంచ్, సచివాలయ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్. లక్ష్మణరావు, కార్యదర్శినందిరాజు, తదితరులు పాల్గొన్నారు.